PRGI Reg No -“APTEL/26/A1193

నేటి

# శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 148, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, ఆదివారం - 19 - జూలై - 2026 , వెల రూ.5/-


## అమెరికా ఓటర్ల డేటాను చైనా దొంగిలించింది.. ఆ కుట్రను బయటపెడతా

- చైనాకు 22 కోట్ల అమెరికన్ ఓటర్ల డేటా
- కీలక ఇంటెలిజెన్స్ సమాచారాన్ని బయటపెడతానన్న ట్రంప్
- ఓటుకు పౌరసత్వ రుజువు తప్పనిసరి చేసే చట్టం కోసం డిమాండ్
- ఆరోపణలను ఖండించిన చైనా



అమెరికా ఎన్నికల వ్యవస్థలో చైనా భారీగా జోక్యం చేసుకుందని, ఏకంగా 22 కోట్ల మంది ఓటర్ల డేటాను తస్కరించిందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. అమెరికా చరిత్రలోనే ఇది అతిపెద్ద ఎన్నికల డేటా చౌర్యం అని ఆయన అభివర్ణించారు. మిగతా 2లో

## అమెరికా యుద్ధ విమానాల్ని కూల్చేశాం, భారీ నష్టం

- మధ్యప్రాచ్యంలో యుద్ధం మళ్లీ ఉద్రిక్త స్థాయికి చేరింది.
- ఇరాన్‌పై అమెరికా రాత్రికి రాత్రే జరిపిన వైమానిక దాడులతో ఇరాన్ వార్ మరింత ముదిరింది. ఎనిమిది మంది ప్రాణాలు తీసిన అమెరికా దాడులకు ప్రతీకారంగా జోర్డాన్‌లో ఉన్న అమెరికా సైనిక విమానాలపై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది.



మధ్యప్రాచ్యంలో యుద్ధం మళ్లీ ఉద్రిక్త స్థాయికి చేరింది. ఇరాన్‌పై అమెరికా రాత్రికి రాత్రే జరిపిన వైమానిక దాడులతో ఇరాన్ వార్ మరింత ముదిరింది. మిగతా 2లో

## పార్టీ బలాబలాలను బట్టే స్థానిక ఎన్నికల్లో పోటీ ఉంటుంది

ఇప్పుడు అలా కుదరదు.. స్థానిక ఎన్నికలపై నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు!

స్థానిక ఎన్నికల్లో పాత ఫార్ములా వర్తించదన్న నాదెండ్ల మనోహర్

సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసమే వెనక్కి తగ్గామన్న వ్యాఖ్య

జనసైనికుల సమస్యల పరిష్కారానికి ‘చర్చావేదిక’ ప్రారంభం

వైసీపీ విధ్వంస రాజకీయాలు చేస్తోందని, దుష్ప్రచారం చేస్తోందని ఆరోపణ



ఏపీలో సార్వత్రిక ఎన్నికల వేడి చల్లారక ముందే స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఇప్పటికే సీఎం చంద్రబాబు స్థానిక ఎన్నికలపై పలు సందర్భాల్లో సంకేతాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో, సెప్టెంబర్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందన్న ప్రచారంతో ప్రధాన పార్టీలు క్షేత్రస్థాయిలో వ్యూహరచనకు పదును పెడుతున్నాయి. ఈ క్రమంలో అధికారంలో ఉన్న టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిలోనూ స్థానిక ఎన్నికల పొత్తులు, సీట్ల పంపకాలపై చర్చ ఊపందుకుంది. సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించిన మిగతా 2లో

- ★నరసరావుపేటలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి రుణాల పంపిణీ
- ★వివిధ వర్గాల లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలు అందజేత
- ★కేంద్ర సహకారంతో రాష్ట్రంలోని అధిక వడ్డీ అప్పుల రీషెడ్యూల్ చేశామన్న సీఎం
- ★2047 నాటికి ఏపీని హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా తీర్చిదిద్దుతామని వెల్లడి
- ★గత ఐదేళ్ల పాలనలో జరిగిన విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వమే నిలబెట్టిందని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్రం అందించిన సహకారంతోనే రాష్ట్రం తిరిగి గాడిన పడుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.
- ★పల్నాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ఆయన ‘క్రెడిట్ అవుట్ రీచ్’ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గత పాలన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని

## కేంద్రమే ఆదుకుంది

ఈ ఏడాది నీరు వచ్చే అవకాశం కనిపించడంలేదు

పల్నాడులో పారిశ్రామిక విప్లవం రావాలి... పేదరికం పోవాలి




గత ఐదేళ్ల పాలనలో జరిగిన విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వమే నిలబెట్టిందని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్రం అందించిన సహకారంతోనే రాష్ట్రం తిరిగి గాడిన పడుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ఆయన ‘క్రెడిట్ అవుట్ రీచ్’ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. కేంద్రం అందిస్తున్న చేయూత వల్లే రాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతోందని అన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలోనూ కేంద్రం రాష్ట్రానికి అండగా నిలిచిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాల కింద 1,03,246 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ రూ.3,216 కోట్ల రుణాలను పంపిణీ చేశారు. మిగతా 2లో

స్విమ్స్ ఉద్యోగ నియామకాల్లో చంద్రబాబు బంధువు

## ‘ఆదిశేషయ్య’ చక్రం..



- మరో మహా డీఎస్సీ తరహా కుంభకోణం
- బోర్డు, ప్రభుత్వ అనుమతులు లేకుండానే సిలబస్, విద్యార్హతల మార్పు
- 303 పోస్టుల భర్తీపై తక్షణమే ఉన్నత స్థాయి విచారణ జరపాలి

శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) లో పారదర్శకతను పూర్తిగా పక్కనబెట్టి, నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న 303 ఉద్యోగాల నియామక ప్రక్రియ రాష్ట్రంలో మరో మహా డీఎస్సీ తరహా కుంభకోణాన్ని తలపిస్తోందని వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తిరుపతిలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి అత్యంత సమీప బంధువైన ఆదిశేషయ్య అనే వ్యక్తి స్విమ్స్ విశ్వవిద్యాలయ మిగతా 2లో

## వైసీపీ ప్రభుత్వం చేసిందే ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తోంది

వైఎస్ జగన్ వారసుడు చంద్రబాబు

- అమ్మఒడి ఒక్క బిడ్డకే ఇచ్చి వైసీపీ మోసం చేసిందన్న షర్మిల
- కూటమి ప్రభుత్వం కూడా తల్లులను మోసం చేస్తోందని విమర్శ
- మిగతా 20 లక్షల మంది బిడ్డలకు పథకాన్ని అందజేయాలని డిమాండ్



కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. “తల్లికి వందనానికి పంగనామం-బిడ్డలకు ఎగనామం” మిగతా 2లో

మోదీ, చంద్రబాబు

## వచ్చాక పరిస్థితులు మారాయి

నరసరావుపేటలో బ్యాంకుల రుణమేళా

- హాజరైన నిర్మలా సీతారామన్, చంద్రబాబు
- 2014కు ముందు తమకు కావాల్సిన వారికి రుణాలు ఇప్పించుకునేవారన్న నిర్మల
- ప్రస్తుతం అర్హత ఆధారంగానే రుణాలు ఇస్తున్నట్టు వెల్లడి
- వీధి వ్యాపారులకు ప్రభుత్వమే గ్యారెంటీగా నిలుస్తోందని స్పష్టీకరణ



ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు లాంటి నేతలు అధికారంలోకి వచ్చాక దేశంలో పరిస్థితులు పూర్తిగా మారాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మిగతా 2లో

2014కు ముందు

### ఈ పరిస్థితి వస్తే రైల్వే కుప్పకూలేది..



- భారత్‌లో సరికొత్త శకం.. తొలి హైడ్రోజన్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ
- హర్యానాలో తొలి హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ రైలుకు పచ్చజెండా ఊపిన ప్రధాని
- జింద్-సోనిపట్ మధ్య పరుగులు పెట్టనున్న హైడ్రోజన్ రైలు

పశ్చిమాసియాలో అమెరికా-ఇరాన్ మధ్య భీకర యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భగ్గుమంటున్న తరుణంలో భారత్ ఇంధన స్వావలంబన దిశగా ఒక చారిత్రాత్మక అడుగు వేసింది. మిగతా 2లో

## కోడికత్తి శ్రీనుకు ఒక న్యాయం.. సీదిరి అప్పలరాజు కొడుక్కి ఒక న్యాయమా?



- పలాస ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందన్న అనిత
- సీదిరి కొడుకును పిల్లోడని అంటున్నారని మండిపాటు
- అనాటికి కోడికత్తి శ్రీను వయసు ఎంతని ప్రశ్న
- కోడికత్తి శ్రీనుకు ఒక న్యాయం.. మాజీ మంత్రి కొడుక్కి ఒక న్యాయమా? అని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రశ్నించారు.

కోడికత్తి శ్రీనుకు ఒక న్యాయం.. మాజీ మంత్రి కొడుక్కి ఒక న్యాయమా? అని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రశ్నించారు. విజయనగరంలో మీడియాతో మాట్లాడుతూ, మిగతా 2లో

- రాష్ట్రంలో పరిపాలన గాలికెగిరిపోయింది.. బాబు పాలనలో ఎక్కడ చూసినా స్కామ్‌లే
- డీఎస్సీ--2025 ఓ స్కామ్.. స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీలో అక్రమాలు
- ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న టీచర్లకూ ‘టెట్’ తప్పనిసరి చేయడం సరికాదు
- రూ.5 వేల కోట్ల ప్రభుత్వ భూములను లోకేశ్ తోడల్లుడికి అప్పనంగా అప్పగించారు
- ప్రజల ఆస్తులను ప్రైవేట్‌కు పప్పుబెల్లాల్లా పంచి పెడుతున్నారు
- రూ.5 వేల కోట్ల విలువైన పోర్టును రూ.1,500 కోట్లకు ఇవ్వడం స్కామ్ కాదా?
- అమరావతి నిర్మాణంలో విపరీతమైన దోపిడీ
- పూలింగ్‌కు భూములివ్వని రైతులపై దారుణాలకు దిగుతున్నారు
- ఇసుక, లిక్కర్, మైన్స్.. దేన్నీ వదలకుండా దోపిడీ చేస్తున్నారు.. ప్రతిచోటా మాఫియానే

రాష్ట్రంలో ఇష్టానుసారంగా

## భూముల పందేరం

సమస్యలపై ఎలుగెత్తాలి: వైఎస్ జగన్

వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ భేటీలో ఎంపీలకు వైఎస్ జగన్ దిశానిర్దేశం



“రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే మనకు ముఖ్యం.. ప్రజా ప్రయోజ నాలు, ప్రజా సముస్యల పరిష్కాం మే లక్ష్యంగా పార్లమెంట్‌లో గట్టిగా మన గళం వినిపించాలి..” అని పార్టీ ఎంపీలకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు వైఎస్సార్ సీపీ ఇదివరకే మద్దతు ఇచ్చిందని గుర్తు చేస్తూ.. దాన్ని మరోసారి మిగతా 2లో

## 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తాం



- ఆగస్టు 15కు ముందే అనకాపల్లికి గోదావరి జలాలు
- గోదావరి, నాగావళి అనుసంధానం పూర్తి చేస్తాం
- ‘పోలవరం’తో రాష్ట్ర ప్రజలకు భావోద్వేగ బంధం: మాధవ్

పోలవరం ప్రాజెక్టును 2027 మార్చి నాటికి పూర్తిచేసి రాష్ట్ర ప్రజలు, రైతుల దశాబ్దాల కలను నిజం చేస్తామని మిగతా 2లో

## అమెరికా ఓటర్ల డేటాను చైనా దొంగిలించింది.. ఆ కుట్రను బయటపెడతా

ఈ కుట్రకు సంబంధించిన కీలకమైన ఇంటెలిజెన్స్ నివేదికలను డీక్లాసిఫై (వర్గీకరణ నుంచి తొలగించి) చేసి ప్రజల ముందు ఉంచుతానని వైట్‌హౌస్ నుంచి ప్రైమ్-టైమ్‌లో చేసిన ప్రసంగంలో ప్రకటించారు. 2020 ఎన్నికల సమయంలో మొదలైన ఈ ప్రక్రియ ద్వారా చైనా అక్రమంగా అమెరికన్ ఓటర్ల ఫైళ్లను సంపాదించిందని ట్రంప్ ఆరోపించారు. "ఈ డేటా నష్టం మన ఎన్నికల భద్రతకు ఒక పీడకల లాంటిది. కొందరు డీప్ స్టేట్ సభ్యులు చైనా చేసిన ఈ డేటా మోసాన్ని కప్పిపుచ్చడానికి ప్రయత్నించారు" అని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న అమెరికా ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా, కచ్చితంగా లేదని, అది దారుణంగా విఫలమైందని విమర్శించారు. మోసం, జోక్యానికి ఆస్కారం లేని పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. 2020 అధ్యక్ష ఎన్నికల్లో జో బైడెన్ చేతిలో ఓటమి పాలైన నాటి నుంచి ట్రంప్ ఎన్నికల్లో మోసం జరిగిందని ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. అయితే, 2020 ఎన్నికల ఫలితాలను మార్చగల స్థాయిలో మోసం జరిగిందని నిరూపించడంలో ట్రంప్, ఆయన మిత్రపక్షాలు వేసిన 60కి పైగా వ్యాజ్యాలు విఫలమయ్యాయి. ఆయన సొంత న్యాయ విభాగం కూడా అటువంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. కాగా, బీజింగ్ అమెరికా ఓటర్ల డేటాను విశ్లేషిస్తోందన్న ఆరోపణలు గతంలోనూ వచ్చాయి. ఈ నేపథ్యంలో తన 24 నిమిషాల ప్రసంగంలో ట్రంప్ 'సేఫ్గార్డ్ అమెరికన్ ఓటర్ ఎలిజిబిలిటీ యాక్ట్ (ూూఎజు-ూష్)'ను ఆమోదించాలని కాంగ్రెస్‌ను కోరారు. ఈ చట్టం ప్రకారం ఓటు వేయడానికి నమోదు చేసుకునే ప్రతి ఒక్కరూ తమ అమెరికా పౌరసత్వాన్ని ధ్రువీకరించే పత్రాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. అయితే, ఈ నిబంధన వల్ల లక్షలాది మంది అమెరికన్లు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని మానవ హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అమెరికాలో పౌరులు కానివారు ఓటు వేయడం ఇప్పటికే చట్టవిరుద్ధం. తన ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయడానికి నిరాకరించిన ఏబీసీ, ఎన్బీసీ వంటి మీడియా సంస్థల లైసెన్సులను రద్దు చేయాలని ట్రంప్ పిలుపునిచ్చారు. ఎన్నికలను రిగ్గింగ్ చేసే కుట్రలో ఆ మీడియా సంస్థలకు కూడా భాగం ఉందని ఆయన ఆరోపించారు. మరోవైపు ట్రంప్ ఆరోపణలను అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం ఖండించింది.

## అమెరికా యుద్ధ విమానాల్ని కూల్చేశాం, భారీ నష్టం

ఎనిమిది మంది ప్రాణాలు తీసిన అమెరికా దాడులకు ప్రతీకారంగా జోర్డాన్‌లో ఉన్న అమెరికా సైనిక విమానాలపై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో ఇరుపక్షాల మధ్య ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరాయి. జోర్డాన్‌లో మోహరించిన అమెరికాకు చెందిన పలు యుద్ధ విమానాలను, ఇంధనం నింపే విమానాలను పూర్తిగా ధ్వంసం చేశామని ఇరాన్ ప్రకటించడం కలకలం రేపింది. మధ్యప్రాచ్య ప్రాంతీయ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచీ ఇరాన్ మొదటిసారిగా తూర్పు సిరియాపై క్షిపణి దాడులు చేసింది. ఇరాన్‌లోని ఇరాన్‌షహర్‌లో తన సైనికుల మరణానికి ప్రతీకారంగానే ఈ దాడులు చేసినట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ప్రకటించింది. తాము అనేక అమెరికా ఇంధన సరఫరా విమానాలు, యుద్ధ విమానాలను ధ్వంసం చేశామని, మరికొన్నింటికి తీవ్ర నష్టం కలిగించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. అంతేకాదు అమెరికా ప్రయోజనాలను లక్ష్యంగా చేసుకోవాలని జోర్డాన్ ప్రజలకు పిలుపునిచ్చింది. అయితే, ఇరాన్‌కు చెందిన 3 క్షిపణులను తాము కూల్చివేసామని, తమకు ఎలాంటి నష్టం జరగలేదని జోర్డాన్ సైన్యం పేర్కొన్న తరువాత ఈ ప్రకటన రావడం గమనార్హం. ఇరాన్‌షహర్‌లో ఇరాన్ సైనికుల హత్యకు ప్రతీకారంగా, సిరియా, జోర్డాన్, ఇరాక్ సరిహద్దుల్లోని 'అల్-తాన్ఫ్' లో ఉన్న అమెరికా స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్ సెంటర్‌పై కూడా దాడి చేసినట్లు ఐఆర్‌జిసి తెలిపింది. అయితే, తాము ఫిబ్రవరిలోనే ఆ బేస్ నుండి వైదొలిగామని అమెరికా గతంలో ప్రకటించిందిఅమెరికాకు మిత్రదేశాలుగా ఉన్న ఇతర గల్ఫ్ దేశాలపై కూడా ఇరాన్ క్షిపణి దాడులు చేసింది. ఖతార్‌పై క్షిపణి దాడులు చేయడంతో పాటు, కువైట్‌లోని అత్యంత కీలకమైన విద్యుత్, నీటి శుద్ధి కర్మాగారాన్ని ఇరాన్ దెబ్బతీసింది. ఉత్తర ఇరాక్‌లోని ఇర్బిల్, సులేమానియా ప్రాంతాలపై కూడా దాడులు జరిగాయి. ఇరాన్ అసమ్మతి గ్రూప్ 'కొమాలా'ను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ దాడుల్లో కనీసం 9 మంది మరణించారు.

## స్విమ్స్ ఉద్యోగ నియామకాల్లో చంద్రబాబు బంధువు 'ఆదిశేషయ్య' చక్రం..

వైస్ ఛాన్సలర్, డైరెక్టర్లను సైతం పక్కనపెట్టి.. వెనుక ఉండి ఈ అవినీతి చక్రాన్ని తిప్పుతున్నారని స్పష్టం చేశారు. టీటీడీ బోర్డు లేదా ప్రభుత్వ అనుమతి లేకుండా, కనీసం నిపుణుల కమిటీ నివేదిక కూడా లేకుండానే కొద్దిమంది నిర్దిష్ట వ్యక్తులకు లబ్ధి చేకూర్చేలా విద్యార్హతలు, సిలబస్, మరియు ప్రాథమిక వేతనాలలో ఇష్టారాజ్యంగా మార్పులు చేశారని మండిపడ్డారు. నోటిఫికేషన్ విడుదలైన రోజే ఉద్యోగాలన్నీ అమ్ముడుపోయాయని అభ్యర్థులు గగ్గోలు పెడుతున్నారని, పవిత్రమైన టీటీడీ అనుబంధ సంస్థ ప్రతిష్టను కాపాడేందుకు ఈ మొత్తం నియామక ప్రక్రియపై తక్షణమే ఉన్నత స్థాయిలో నిష్పాక్షిక విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే... స్విమ్స్ యాజమాన్యం విడుదల చేసిన 236 నర్సింగ్ పోస్టులు (24 బ్యాక్‌లాగ్, 212 రెగ్యులర్), 19 పారామెడికల్ పోస్టులు, 48 నాన్-పారామెడికల్ పోస్టుల నోటిఫికేషన్ వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది.ని సాధారణంగా ఏ పోస్టుకైనా విద్యా అర్హతలు, అనుభవ ప్రమాణాలు లేదా వేతనాల మార్పులు చేపట్టాలంటే దానికి సంబంధించిన రంగానికి చెందిన నిపుణులతో అధికారిక కమిటీని ఏర్పాటు చేయాలి. ఆ కమిటీ నివేదికను సంబంధిత బోర్డు ఆమోదించి, ఆపై ప్రభుత్వ అనుమతి పొందాల్సి ఉంటుంది. అయితే, ఇలాంటి ప్రాథమిక నియమ నిబంధనలు, నిపుణుల కమిటీ నివేదికలు, బోర్డు ఆమోదము మరియు ప్రభుత్వ అనుమతి ఏవీ లేకుండానే ఇష్టారాజ్యంగా విద్యార్హతలు, సిలబస్, వేతనాలలో మార్పులు చేశారు. ముఖ్యమంత్రికి అత్యంత సమీప బంధువైన ఆదిశేషయ్య అనే వ్యక్తి స్విమ్స్ లో సర్వాధికారిగా మారి విష్ణు చక్రం కంటే వేగంగా అవినీతి చక్రాన్ని తిప్పుతున్నారు.

## 2014కు ముందు ఈ పరిస్థితి వస్తే రైల్వే కుప్పకూలేది..

హరియాణాలోని జింద్ రైల్వే స్టేషన్‌లో దేశంలోనే మొట్టమొదటిసారిగా పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన హైడ్రోజన్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. రైలు ప్రారంభోత్సవం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత రైల్వే సాంకేతిక పరిణామాన్ని వివరించారు. "మనం రైల్వేల చరిత్రను పరిశీలిస్తే.. 19వ శతాబ్దంలో రైళ్లు ఆవిరియంత్రం ఆధారంగా నడిచేవి. 20వ శతాబ్దంలో డీజిల్, విద్యుత్ శక్తి ఇంధనంగా మారాయి. ఇప్పుడు 21వ శతాబ్దపు భారత రైల్వే సరికొత్త మైలురాయిని అందుకుంటూ పర్యావరణ హితమైన హైడ్రోజన్ శక్తితో నడుస్తోంది" అని మోదీ గర్వంగా ప్రకటించారు. ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో అమెరికా-ఇరాన్ దాడుల వల్ల హర్మూజ్ జలసంధిలో చమురు నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. చమురు దిగుమతులపైనే ఎక్కువగా ఆధారపడే భారత్‌పై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఉద్రిక్తతలను ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ.. గత ప్రభుత్వాల తీరుపై విమర్శలు గుప్పించారు. "ప్రస్తుత గల్ఫ్ సంక్షోభాన్ని మన ప్రభుత్వం అత్యంత సమర్థవంతంగా ఎదుర్కొంటోంది. ఒకవేళ 2014కు ముందే ఇటువంటి అంతర్జాతీయ సంక్షోభం వచ్చి ఉంటే, దేశ రైల్వే వ్యవస్థ పూర్తిగా కుప్పకూలి ఉండేది. ఎందుకంటే అప్పట్లో చాలా వరకు రైళ్లు డీజిల్‌పైనే ఆధారపడి నడిచేవి. కానీ ఇప్పుడు మన రైల్వే రంగాన్ని ఆధునీకరించి విద్యుదీకరణ, గ్రీన్ ఎనర్జీ వైపు విజయవంతంగా మళ్లించాం" అని స్పష్టం చేశారు. ఇదే వేదికపై నుంచి దేశ క్రీడా రంగం గురించి ప్రధాని మోదీ ఒక భారీ ప్రకటన చేశారు. భారతదేశంలో ఒలింపిక్ క్రీడలను నిర్వహించేందుకు తమ ప్రభుత్వం సర్వసన్నద్ధంగా ఉందని వెల్లడించారు. వచ్చే 2036లో ఒలింపిక్ క్రీడలను భారత్‌లో నిర్వహించాలనే బలమైన ఆకాంక్షను ఆయన వ్యక్తంచేశారు.

## 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తాం

కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. గురువారం బీజేపీ రాష్ట్ర నాయకులు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఎంపీ పురందేశ్వరి నివాసం నుంచి పోలవరం ప్రాజెక్టు సందర్శనకు బస్సులో వచ్చారు. ఈ యాత్రలో కేంద్ర మంత్రితోపాటు రాష్ట్ర మంత్రి సత్యకుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పీవీ పార్థసార?థి, ఎన్.ఈశ్వరరావు, వి.విష్ణుకుమార్ రాజు ఇతర నేతలు పాల్గొన్నారు. బృందం రాజమహేంద్రవరం నుంచి గోదావరి ఎడమ గట్టును ఆనుకుని పురుషోత్తపట్నం మీదుగా ప్రాజెక్టు ప్రాంతానికి చేరుకుంది. మార్గమధ్యలో హిల్ వ్యూ, స్పిల్ వే, ఎగువ కాఫర్ డ్యాం, ఈసీఆర్ఎఫ్ డ్యామ్, పవర్ హౌస్ ప్రాంతాలను పరిశీలించింది. అనంతరం ప్రాజెక్టు కార్యాలయంలో అధికారులతో నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ... అనకాపల్లి జిల్లాలో గోదావరి జలాలను స్వాతంత్ర్య దినోత్సవానికి ఒక రోజు మునుపే విడుదల చేసి అక్కడే అఖండ హారతి నిర్వహిస్తామని చెప్పారు. గోదావరి నాగావళి నదుల అనుసంధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ పోలవరం పూర్తికి నిధులు సమకూర్చడానికి కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర ప్రజలకు ఓ ఎమోషనల్ బాండింగ్ అన్నారు.

## కోడికత్తి శ్రీనుకు ఒక న్యాయం.. సీదిరి అప్పలరాజు కొడుక్కి ఒక న్యాయమా?

పలాస ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని తెలిపారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు తన కొడుకును రక్షించుకోవడానికి పడిన తపన.. ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైన వ్యక్తిని ఆసుపత్రికి తీసుకువెళ్లడంలో చూపలేదన్నారు. "ఆరవ్ వర్మ పిల్లోడన్నారు.. మరి కోడి కత్తి శ్రీను వయస్సు ఆనాటికి ఎంత? కోడి కత్తి శ్రీనును జైల్లో ఎన్ని రోజులు పెట్టారు. అప్పుడు పాపం పిల్లోడు అని అనిపించలేదా?" అని అనిత ప్రశ్నించారు. బాధితులను పరామర్శించేందుకు మంత్రి నారా లోకేశ్ వెళ్లినప్పుడు కనీసం ఫొటో కూడా దిగరని... అదే జగన్ వస్తే ఊరేగింపులు, బలప్రదర్శనలు.. జై కొట్టటం ఏంటని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వం హయాంలో ఒక్క మత్స్యకారుడికైనా న్యాయం జరిగిందా? అని ఆమె నిలదీశారు. "బోటు గల్లంతైన విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం స్పందించి నేవీ అధికారులను అప్రమత్తం చేసింది. అప్పటికప్పుడు కాకినాడ నుంచి ప్రత్యేక మెరైన్ బోటును తెప్పించి గాలింపు చేపట్టాం. రెండు నేవీ హెలికాప్టర్లతో 72 గంటలపాటు సముద్రాన్ని జల్లెడపట్టాం. మత్స్యకారుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ప్రభుత్వం అందజేసింది" అని వివరించారు. 45 రోజుల్లో ప్రధాని మోదీ చేతుల మీదుగా భోగాపురం విమానాశ్రయం ప్రారంభం అవుతుందని మంత్రి తెలిపారు.

# పార్టీ బలాబలాలను బట్టే స్థానిక ఎన్నికల్లో పోటీ ఉంటుంది

ఫార్ములా స్థానిక ఎన్నికలకు వర్తించదని, పార్టీ బలాబలాల ఆధారంగానే పోటీ ఉంటుందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే 2024 సార్వత్రిక ఎన్నికల్లో తమ అధినేత పవన్ కల్యాణ్ పొత్తు నిర్ణయం తీసుకున్నారని మనోహర్ గుర్తుచేశారు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా, వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదనే లక్ష్యంతో జనసేన కొన్ని సీట్లలో సర్దుకుపోయిందని, నాలుగు అడుగులు వెనక్కి తగ్గిందని అన్నారు. అయితే, ఆ త్యాగాన్ని స్థానిక ఎన్నికల్లోనూ ఆశిస్తే పొరపాటేనని ఆయన స్పష్టం చేశారు. "సార్వత్రిక ఎన్నికల ఫార్ములానే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఉంటుందనడం సరికాదు. స్థానిక పరిస్థితులు, పార్టీ బలం ఆధారంగానే మా పోటీ ఉంటుంది. పొత్తు ధర్మాన్ని పాటిస్తూనే, జనసేన బలంగా ఉన్నచోట కచ్చితంగా పోటీ చేస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. త్వరలో జరగబోయే ఎన్డీయే కూటమి సమావేశంలో ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పార్టీ బలోపేతం, కార్యకర్తలకు అవకాశాలు కల్పించడంపై కూడా జనసేన దృష్టి సారించింది. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న వారికి స్థానిక ఎన్నికల్లో తప్పకుండా అవకాశం కల్పిస్తామని మనోహర్ భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే జనసైనికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేసేందుకు 'జనసేన పార్టీ చర్చావేదిక' అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిని రాష్ట్రంలో తొలిసారిగా కైకలూరు నుంచి మొదలుపెట్టినట్లు ఆయన ప్రకటించారు. ఈ వేదిక ద్వారా గ్రామస్థాయిలో కార్యకర్తల ఇబ్బందులను తెలుసుకోవడంతో పాటు వైసీపీ సోషల్ మీడియా ద్వారా చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొడతామని వివరించారు. కూటమిగా కలిసి పనిచేస్తున్నప్పుడు చిన్న చిన్న సమస్యలు, అభిప్రాయభేదాలు సహజమని, వాటిని సర్దుకుని ముందుకు సాగాలని జనసైనికులకు ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైసీపీ విధ్వంసం సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమిలోని అన్ని పార్టీల శ్రేణులు అంకితభావంతో కలిసికట్టుగా పనిచేసి, ప్రభుత్వానికి అండగా నిలవాలని మనోహర్ సూచించారు. మొత్తం మీద స్థానిక ఎన్నికల్లో జనసేన మరింత కీలక పాత్ర పోషించాలని భావిస్తోందని, సీట్ల పంపకాల్లో గట్టిగా బేరమాడేందుకు సిద్ధమవుతోందని మనోహర్ వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతోంది. ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేస్తున్న జనసేన నాయకుడు నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. 2024 సార్వత్రిక ఎన్నికల సీట్ల పంపిణి ఫార్ములా స్థానిక సమరంలో వర్తించదని ఆయన స్పష్టంచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో పోటీచేసి ఘన విజయం సాధించిన జనసేన ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాల్లో పోటీ చేస్తామని వెల్లడించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అప్పట్లో పవన్ కల్యాణ్ ఒక అడుగు వెనక్కితగ్గారని ,ఇప్పుడు పార్టీల బలాబలాల ఆధారంగా సీట్ల పంపిణీ ఉంటుందని అన్నారు. క్షేత్రస్థాయిలో కష్టపడిన వారందరికీ స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. ఎన్డీయే సమన్వయ కమిటీ సమావేశాల్లో అన్నిఅంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటా మని వివరించారు. బలాబలాలను చూసుకుని జనసేన కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలు పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా , అభివృద్ధి కార్యక్రమాలకు ఎక్కడా కూడా వెనుకడుగు వేయకుండా రాబోయే రోజుల్లో ఎన్నికలకు సిద్ధమయ్యే విధంగా కూటమి నాయకత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అనంతరం బాలికలకు సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అంతిమ లక్ష్యం ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమేనని అన్నారు. ఒకప్పుడు రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు బ్యాంకులే ప్రజల వద్దకు వచ్చి రుణాలు ఇవ్వడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ రుణమేళా ద్వారా వ్యవసాయ రంగానికి రూ.2,363 కోట్లు, ఎంఎస్ఎంఈలకు రూ.325 కోట్లు, గృహ, విద్య, ఇతర రంగాలకు రూ.624 కోట్లు అందించినట్లు వివరించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నాయకత్వ పటిమను చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంసించారు. దేశంలో మొండి బకాయిలపై కఠినంగా వ్యవహరించి, డిజిటల్ బ్యాంకింగ్ విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. జీఎస్టీ విధానంలో మార్పులు చేసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచారని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అధిక వడ్డీ అప్పులను కేంద్రం సహకారంతో రీషెడ్యూల్ చేశామని, దీని ద్వారా రాష్ట్రానికి రూ.1,538 కోట్ల మేర ఆదా అయిందని తెలిపారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్?గా మార్చేందుకు కేంద్రం రూ.40 వేల కోట్ల సహకారం అందిస్తోందని, ప్రైవేటు పెట్టుబడులతో ఈ ప్రాంతాన్ని ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలు పొదుపులో, రుణాల చెల్లింపులో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని, వారిని వ్యాపారవేత్తలుగా మార్చేందుకు 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్' కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పలువురు బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ఏడాది నీరు వచ్చే అవకాశం కనిపించడంలేదని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంపై ఎల్ నినో ఎఫెక్ట్ పడిన నేపథ్యంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. పల్నాటు జిల్లా నరసరావుపేటలో క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు మారిపోయాయని చెప్పారు. రెండేళ్ల క్రితం రాష్ట్రంలో చీకటి, విధ్వంసమే పాలన చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పీఎం, ఆర్థిక మంత్రి చొరవతో జీఎస్టీ శ్లాబ్స్ తగ్గించడంతో బయటపడ్డామని తెలిపారు. అమరావతి, పోలవరానికి కేంద్రం ఎప్పటికప్పుడు నిధులు ఇస్తోందని స్పష్టం చేశారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. పల్నాడు జిల్లాలో పారాల్సింది రక్తం కాదని, పల్నాడులో పారిశ్రామిక విప్లవం రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. చంద్రబాబు నేడు పల్నాడులోని నరసారావుపేటలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇక్కడ పేదరికం పోవాలని, దానికి ప్రభుత్వం ముందు ఉంటుందని చెప్పారు. పల్నాడు జిల్లా రుణాల పంపిణీలో ముందుందని చెప్పారు.

# రాష్ట్రంలో ఇష్టానుసారంగా భూముల పందేరం

పునరుద్ఘాటిస్తున్నామని చెప్పారు. గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ అధ్యక్షతన వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈనెల 20 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఎంపీలతో చర్చించి మార్గనిర్దేశం చేశారు. వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్‌రెడ్డి, గొల్ల బాబూరావు, లోక్‌సభలో వైఎస్సార్‌సీపీ పక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, లోక్‌సభ సభ్యులు ఎం.గురుమూర్తి, వైఎస్ అవినాష్‌రెడ్డి, గుమ్మా తనూజారాణి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ ఎంపీలు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో వైఎస్ జగన్ ఏమన్నారంటే..

డీఎస్సీ 2025 ఒక పెద్ద స్కామ్..

రాష్ట్రంలో పాలన గాలికి ఎగిరి పోయింది. ఎక్కడ చూసినా స్కాములే. డీఎస్సీ 2025 పోస్టుల భర్తీలో పెద్ద స్కాం చోటు చేసుకుంది. అసలు పోటీ పరీక్ష రాయకుండానే ఉద్యోగాలు ఇవ్వడం ఏమిటి? డీఎస్సీ పరీక్ష పేపర్ల లీక్‌పైనా అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి. స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీలో అనేక అవకతవకలు జరిగాయి. కేవలం తమ వాళ్ల కోసం ప్రత్యేకంగా జీవోలు ఇచ్చారు. తమ పని అయిపోగానే ఆ జీవోలు రద్దు చేశారు. సర్టిఫికెట్లు ఇచ్చిన క్రీడా సంఘాలు కూడా వారి చేతుల్లోనే ఉన్నాయి. సాఫ్ట్ బాల్ అసోసియేషన్‌కు టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ అధ్యక్షుడు. జూడో సంఘానికి గౌరవ అధ్యక్షుడిగా విశాఖపట్నం ఎంపీ, లోకేశ్ తోడల్లుడు భరత్ ఉన్నారు. మరోవైపు రాష్ట్రంలో ఇష్టానుసారంగా భూముల పందేరం జరుగుతోంది. దాదాపు రూ.5 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను లోకేశ్ తోడల్లుడికి అప్పనంగా అప్పగించారు. ఘోరమైన అవినీతి జరిగింది. అటు అమరావతి నిర్మాణంలో కూడా విపరీతమైన దోపిడీ జరుగుతోంది. చదరపు అడుగుకు రూ.20 వేలకు పైగా ఖర్చు చేస్తున్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి రేట్లు లేవు. రోడ్ల నిర్మాణాల్లోనూ దోపిడీయే. పూలింగ్‌కు భూములు ఇవ్వని రైతులపై దారుణాలకు దిగుతున్నారు. బలవంతంగా వారి భూములను లాక్కుంటున్నారు. ఇప్పటికే తీసుకున్న వేల ఎకరాలకే దిక్కులేదు. ఇప్పుడు మళ్లీ మా భూములు ఎందుకు తీసుకుంటున్నారని రైతులు అడుగుతున్నారు. ప్రభుత్వ తప్పులను వెలికి తీస్తున్న, ప్రశ్నిస్తున్న వారిపై వేధింపులకు దిగుతున్నారు. తప్పుడు కేసులు పెడుతున్నారు. సోషల్ మీడియా పేరిట చంద్రబాబు తీవ్ర అరాచకాలకు పాల్పడుతున్నారు. ఎమురి మీదనైనా సరే కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు. టీచర్ల ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి. టెట్ రాకముందు నుంచి టీచర్లుగా పని చేస్తున్న వారికి ఇప్పుడు 'టెట్' తప్పనిసరి చేయడం సరికాదు. పైగా వాళ్లంతా కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌లో ఉత్తీర్ణులు అయిన వారే. వీళ్లు ఉద్యోగాలు పొందినప్పుడు టెట్ అనే పరీక్ష లేదు. ఇప్పుడు వీరిని టెట్ రాయమనడం భావ్యం కాదు. సుదీర్ఘ కాలంగా ఒకే సబ్జెక్టు బోధిస్తున్న వారిని ఇప్పుడు అన్ని సబ్జెక్టులున్న టెట్ పరీక్ష రాయమనడం, దాన్ని తప్పనిసరి చేయడం ఏ మాత్రం సరికాదు. దీనికి సంబంధించి కేంద్ర మంత్రిని కలవాలి. వారికి సమస్యను నివేదించాలి. రాష్ట్రంలో ప్రజల ఆస్తులను పప్పుబెల్లాల్లా పంచి పెడుతున్నారు. ప్రైవేటు పేరుతో ఎక్కడికక్కడ దోచిపెడుతున్నారు. పోర్టులు, హార్బర్లు సహా పలు సంస్థల ప్రైవేటీకరణ దారుణం. నిజానికి ఆయా ప్రాజెక్టుల పనులన్నీ మొదలై కొలిక్కి వస్తున్నాయి. అలాంటి వాటిని, దాదాపు పూర్తయిన వాటిని కూడా ఇప్పుడు ప్రైవేటుకు ఇవ్వడం అన్యాయం. దారుణమైన స్కామ్ ఇది. దాదాపుగా పూర్తైన రామాయపట్నం పోర్టును ప్రైవేటుకు ఇవ్వడం అతి దారుణం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మొదలై దాదాపుగా నిర్మాణం పూర్తైన పోర్టును ప్రైవేటుకు ఇవ్వడం ఏమిటి? రూ.5 వేల కోట్ల విలువైన పోర్టును రూ.1,500 కోట్లకు ఇవ్వడం స్కామ్ కాదా? ఇలాంటి వాటిని ప్రైవేటుకు ఇచ్చేస్తే ఇక రాష్ట్రానికి ఆదాయాలు ఎలా వస్తాయి? ఇష్టానుసారంగా భూముల కేటాయింపులు చేస్తున్నారు. ఇసుక, లిక్కర్, మైన్స్.. దేన్నీ వదలకుండా దోపిడీ చేస్తున్నారు. ప్రతిచోటా మాఫియా నడుస్తోంది. ఇంకా ఈ ప్రభుత్వం అడ్డగోలుగా అప్పులు చేస్తోంది. అప్పుల్లో రికార్డులు సృష్టిస్తోంది. ఈ రెండు సంవత్సరాల్లో ఏకంగా రూ.3.6 లక్షల కోట్ల మేర అప్పులు చేశారు. పరిమితి లేకుండా విపరీతంగా అప్పు చేస్తున్నారు. ఎఫ్ఆర్‌బీఎం చట్టాన్ని ఉల్లంఘించి మరీ అప్పులు చేస్తున్నారు. ఇన్ని అప్పులు చేసినా ప్రజలకు చేసింది శూన్యం.

# మోదీ, చంద్రబాబు వచ్చాక పరిస్థితులు మారాయి

గతంలో ఫోన్ బ్యాంకింగ్ ద్వారా ఎవరికి రుణాలు ఇవ్వాలో నిర్దేశించే వారని, కానీ ఇప్పుడు బ్యాంకులు నేరుగా ప్రజల వద్దకే వెళ్లి అర్హులైన వారికి అండగా నిలుస్తున్నాయని స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో ప్రభుత్వ రంగ బ్యాంకులు సంయుక్తంగా నిర్వహించిన 'క్రెడిట్ అవుట్‌రీచ్' కార్యక్రమంలో ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పలువురు బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, బ్యాంకులు ప్రజల వద్దకు వెళ్లి సేవలు అందించాలన్నది ప్రధాని మోదీ ఆలోచన అని తెలిపారు. 2004 నుంచి 2014 మధ్య కేంద్రంలో ఉన్న ప్రభుత్వం, ఫోన్ కాల్స్ ద్వారా తమకు కావాల్సిన వారికి రుణాలు ఇప్పించుకునేదని, కానీ ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక ఆ విధానానికి స్వస్తి పలికిందని విమర్శించారు. ప్రస్తుతం గ్రామగ్రామాన బ్యాంకులు పర్యటించి, ఎలాంటి హామీ లేకుండా అర్హత ఉన్నవారికి రుణాలు అందిస్తున్నాయని చెప్పారు. వీధి వ్యాపారులకు సైతం ప్రభుత్వమే గ్యారెంటీ ఇచ్చి వారి వ్యాపారాలకు చేయూతనిస్తోందని వివరించారు. అధిక వడ్డీలకు అప్పులిచ్చే వ్యాపారుల బారిన పడకుండా మైక్రో ఫైనాన్స్ ద్వారా మహిళలు, చిరు వ్యాపారులను ఆదుకోవడమే తమ లక్ష్యమన్నారు. దేశవ్యాప్తంగా బ్యాంకులు తమ పనితీరును, ప్రజలు బ్యాంకుల పట్ల తమ దృక్పథాన్ని మార్చుకున్నారని, నరసరావుపేటలో జరిగిన ఈ రుణమేళానే దానికి నిదర్శనమని అన్నారు. వ్యాపారవేత్తలుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కోట్లాది రూపాయల రుణాన్ని బ్యాంకులు అందించాయని తెలిపారు. 2047 నాటికి భారతదేశాన్ని అగ్రగామి అభివృద్ధి చెందిన దేశంగా, 'వికసిత్ భారత్'గా నిలబెట్టడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆమె పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమకూర్చిన అంబులెన్స్‌లను సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బాలికలకు సైకిళ్లను పంపిణీ చేసి, వివిధ రంగాలకు చెందిన లబ్ధిదారులకు రుణాలను వితరణ చేశారు రేవంత్ సర్కార్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందంటూ ధ్వజమెత్తారు. అన్ని వర్గాల ప్రజలను సీఎం రేవంత్ మోసం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీని రేవంత్ సర్కార్ నెరవేర్చలేదన్నారు కేటీఆర్. దీనిలో భాగంగా ఈనెల 18వ తేదీన సరూర్‌నగర్‌లో యువ సంగ్రామ సదస్సు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం చేసిందే ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తోంది

ఇదే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీ అంటూ ఆమె విమర్శించారు. అంతేకాదు గత ముఖ్యమంత్రి జగన్‌కి వారసుడు నేటి సీఎం చంద్రబాబు అంటూ ఆమె ఎద్దేవా చేశారు. గత వైసీపీ మోసాలను తు.చ తప్పకుండా పాటించడం కూటమి ప్రభుత్వ విధానమైందని మండిపడ్డారు. అమ్మఒడి పేరుతో ఒక్క బిడ్డకే ఇచ్చి వైసీపీ ప్రభుత్వం తల్లులను పచ్చిమోసం చేసిందని వ్యాఖ్యానించారు. "నీకు 15, నీకు 15, ఎంతమంది ఉంటే అన్ని 15 వేలు అని చెప్పిన చంద్రబాబు... ఇప్పుడు చంద్రబాబు తల్లులను నయవంచన చేస్తున్నారని షర్మిల ఆరోపించారు. కోతల రాయుడు కోతలంటూ జగన్ ను ఎద్దేవా చేసిన చంద్రబాబే మళ్లీ కోతలకు బ్రాండ్ అంబాసిడర్ అయ్యారని విమర్శించారు. తల్లికి వందనంపై నిజంగా చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే 87 లక్షల మంది బిడ్డలకి ఇవ్వాల్నారు. కోతలు పెట్టకుండా ప్రతి బిడ్డకు 15 వేలు జమ చేయాలన్నారు. కొర్రీలు పెట్టకుండా మిగతా 20 లక్షల మంది బిడ్డలకు పథకాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. గత వైసీపీ పాలనలో అమ్మఒడి పథకం కింద ఒక్కబిడ్డకే ఇచ్చి తల్లులను మోసం చేశారని... ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా అదే మార్గం అనుసరిస్తోందని షర్మిల ఆరోపించారు. తల్లికి వందనం పథకం కేవలం ఎన్నికల ముందు ఇచ్చిన హామీగా మిగిలిపోయిందని విమర్శించారు. ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ మోసాలను నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు తూచ తప్పకుండా పాటిస్తున్నారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. వైఎస్ జగన్‌కు వారసుడి గా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని ట్విటర్ వేదికలో విమర్శించారు. తల్లికి వందనానికి పంగనామం- బిడ్డలకు ఎగనామం ఇదే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీ అని పేర్కొన్నారు. అమ్మఒడి పేరుతో ఒక్కబిడ్డకే ఇచ్చి వైసీపీ ప్రభుత్వం తల్లులను పచ్చిమోసం చేస్తే, ఒక్కో బిడ్డకు రూ.15 వేలు అంటూ హామీ ఇచ్చి రూ.13 వేలు ఇస్తూ తల్లులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అమ్మఒడి పేరుతో మోసానికి పాల్పడ్డ వైసీపీ ప్రభుత్వానికి బుద్ధిచెప్పి, కూటమికి పట్టం కడితే మీరు చేస్తున్నది ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో 83 లక్షల మంది బిడ్డలుంటే 67 లక్షల మందికి ఇవ్వడం ఎంతవరకు న్యాయమని, సుమారు 20 లక్షల మంది బిడ్డలకు ఎందుకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. 300 యూనిట్లు విద్యుత్, పొలాలు, కార్లు అంటూ కారణం చూపుతూ లబ్దిదారుల సంఖ్యను తగ్గించడం దారుణమని అన్నారు. నాన్న బుద్దీని జగన్ దోచుకున్నారు సరే.. మీరు ఏకంగా బుద్దీనే మాయం చేస్తున్నారని చంద్రబాబుపై విరుచుకుపడ్డారు. తల్లికి వందనానికి పంగనామం-బిడ్డలకు ఎగనామం" ఇదే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీ.

# 15వ ఆర్థిక సంఘం నిధులు మళ్లిస్తే ఊరుకునేది లేదు

జీతభత్యాలకు మళ్లించడం దుర్మార్గమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన సిరిసిల్లలో పర్యటించారు. సిరిసిల్ల పట్టణంలో జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్, ఎస్పీ మహేశ్ బి.గీతే, బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ, స్థానిక బీజేపీ నేతలతో కలిసి అమృత్ 2 స్కీమ్ కింద రూ.1.32 కోట్ల నిధులతో చేపట్టిన కార్గిల్ చెరువు పునరుద్దరణ, సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. పక్కనే ఉన్న కార్గిల్ యుద్ధ శకటాన్ని సందర్శించి, కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్లకు నివాళులు అర్పించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. కార్గిల్ చెరువు పునరుద్దరణ చేసి మురుగునీరు రాకుండా సుందరికారంగా తీర్చిదిద్ది జిల్లా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ చెరువును సందర్శించేలా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతమన్నారు. నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. కాంట్రాక్టర్లు రాష్ట్రమంతా కాంటాక్ట్ ను పట్టుకుని, ఎక్కడ పూర్తి స్థాయిలో పనులు చేయడం లేదని , ఇతర కాంట్రాక్టర్లకు అవకాశం ఇవ్వకుండా సిండికేట్ లా మారి ఇబ్బందులు పెడుతున్నారని, ఇకపై అలా జరగకుండా చూస్తామని తెలిపారు. అమృత్ స్కిమ్‌ను గొప్ప ఆశయంతో ప్రధానమంత్రి మోదీ ప్రారంభించారన్నారు. అమృత్ 1 మిషన్ కింద రూ.77 వేల 640 కోట్ల వ్యయం అంచనా వేస్తే కేంద్రం 35 వేల 990 కోట్లు కేటాయించింది. 2021 నాటికి అమృత్ 1 స్కీం పూర్తయ్యిందని , 2021 అక్టోబర్ లో అమృత్ 2 స్కీం పేరుతో 2 లక్షల 99 వేల కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తే, అందులో కేంద్రం తన వాటాగా 76 వేల 760 కోట్లు కేటాయించిందన్నారు. అమృత్ 1 కింద తెలంగాణకు 1660 కోట్లు, అమృత్ 2 కింద 3వేల 429 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించిందని, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు సిరిసిల్ల, వేములవాడ, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీలు అమృత్ పథకం కింద దాదాపు 400 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. తెలంగాణకు 12 ఏళ్లలో 13 లక్షల కోట్ల రూపాయలను కేంద్రం ఖర్చు చేసిందని, అయినా తెలంగాణకు కేంద్రం అన్యాయం చేస్తుందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పచ్చి అబద్ధాలాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండున్నరేళ్లుగా నయాపైసా కూడా మున్సిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు ఇవ్వడం లేదని, సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా నయాపైసా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. అమృత్ స్కీం కింద కేంద్రం గ్రామాల అభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నిధులిస్తే...వాటిని అభివృద్ధి పనులకు కాకుండా కరెంట్ బిల్లులు, సిబ్బంది జీతాల కోసం ఖర్చు చేస్తూ నిధులు డైవర్ట్ బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను ఆ లక్ష్యానికే ఉపయోగించాలని, ఆ నిధులను దారి మళ్లిస్తే ఊరుకునేది లేదని, ప్రభుత్వం తీరు మారకుండా కేంద్రానికి తాను లేఖ రాస్తే నిధులు ఆగిపోయే ప్రమాదముందని హెచ్చరించారు. అదే సమయంలో కేంద్ర నిధులను నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వం సిబ్బంది జీతభత్యాలు, కరెంట్ బిల్లులకు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉండడం బాధాకరమన్నారు. ఇకనైనా తీరు మార్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఎమ్మెల్యే గారూ, డిఏపి ఇప్పించరూ



కోదాడ, నేటి శుభోదయ ::: కోదాడ నియోజకవర్గ పరిధిలో నానా అవస్థలు పడుతున్న రైతాంగానికి తక్షణమే తగినంత డిఏపిని సప్లై చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని డిమాండ్ చేసారు. ఒకవైపు వర్షాలు లేక, కరెంటు లేక, బోరుల్లో, బావుల్లో అడుగంటి పోయిన నీళ్లతో, ఆడబిడ్డల ఒంటిపై బంగారాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన చాలిచాలని డబ్బులతో నాట్లు వేద్దామని రైతన్నలు భగీరథ ప్రయత్నాలు చేస్తూ మరోప్రక్క డిఏపి దొరక్క పిచ్చోళ్ళలా ఫర్టిలైజర్ షాపుల వెంట చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఎరువుల ధరలను పెంచినా, డీలర్లు బ్లాకులో అధిక ధరలకు అమ్ముతున్నా, నకిలీ ఎరువులను అంటగడుతున్నా ఏ అధికారులు, నాయకులు పట్టించు కోవట్లేదని వాపోయారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రైతాంగంలో ఆత్మహత్యలు తప్పవని ఆందోళన వెలిబుచ్చారు. కనుక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తక్షణమే చొరవ తీసుకొని నియోజకవర్గ వ్యాప్తంగా రైతాంగానికి అన్ని సొసైటీలలో, డీలర్ల వద్ద అసలు రేటుకే డిఏపి అందేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## వడ్డెరలకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ కేటాయించాలి



అనంత పురం జూలై 18 నేటి శుభోదయ:రాష్ట్రంలో గవర్నర్ కోటాలో భర్తీ చేయనున్న ఎమ్మెల్సీ స్థానాల్లో వడ్డెర సమాజానికి ప్రాధాన్యత కల్పించాలని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవళ్ల మురళి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా హిందూపూర్ పార్లమెంట్ పరిధికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ జిల్లా అధ్యక్షుడు వడ్డే అంజినప్పకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, యువనేత నారా లోకేష్లు వడ్డెర సమాజం వినతిని సానుకూలంగా పరిగణించి న్యాయం చేయాలని కోరారు.గత సార్వత్రిక ఎన్నికల్లో శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా పనిచేసిన వడ్డే అంజినప్ప జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ పార్టీ విజయానికి విశేషంగా కృషి చేశారని, జిల్లాలో కూటమి విజయాల్లో ఆయన పాత్ర కీలకమైందని దేవళ్ల మురళి పేర్కొన్నారు. పార్టీ పట్ల ఆయన చూపిన అంకితభావాన్ని గుర్తించి ఎమ్మెల్సీ పదవితో గౌరవించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా అధిక జనాభా కలిగిన వడ్డెర సమాజానికి రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం లభించడం లేదని, గవర్నర్ కోటా ఎమ్మెల్సీతో పాటు వివిధ నామినేటెడ్ పదవులు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ తగిన అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.వడ్డెర సమాజం అత్యధిక శాతం కాలంగా తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తోందని, భవిష్యత్తులో కూడా అదే మద్దతు కొనసాగుతుందని ఆయన తెలిపారు. అయితే, జనాభాకు తగిన రాజకీయ అవకాశాలు లేకపోవడం వల్ల సమాజంలో కొంత అసంతృప్తి నెలకొంటోందని పేర్కొన్నారు.వడ్డెర సమాజం వినతిని రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, వడ్డే అంజినప్పకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవి కేటాయిస్తారని ఆశిస్తున్నామని దేవళ్ల మురళి విశ్వాసం వ్యక్తం చేశారు.

## ప్రణాళిక బద్ధమైన కుటుంబం శ్రేయస్కరం

**డిఎంహెచ్ఓ డా. కట్టా వెంకటేశ్వర్లు**

**ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవ ముగింపు కార్యక్రమం.**




అనంతపురం బ్యూరో జూలై 18 నేటి శుభోదయ :జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం ఉదయం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డిఎంహెచ్ఓ డా. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. అలాగే వివిధ శాఖలకు చెందిన అధికారులు వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగ సిబ్బంది, నర్సింగ్ మరియు శ్రీ సత్యసాయి కాలేజీ విద్యార్థులు, పలు స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగాడిఎంహెచ్ఓ డా. కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుటుంబ ఆరోగ్యం, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 8 రోజులపాటు అవగాహన సదస్సులు సమావేశాలు ర్యాలీలు నిర్వహించడం జరిగిందన్నారు. పిల్లల మధ్య ఎడమ పాటించడానికి స్త్రీ, పురుషులకు అవసరమైన గర్భనిరోధక మాత్రలు చికిత్సలు ఇతర సాధనాలు ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, అన్ని ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా లభిస్తాయన్నారు.ప్రకృతి విధానాలు కూడా తోడ్పడతాయని, బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం కూడా ఒక ప్రకృతి ఎడమ విధానంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. . మహిళా సాధికారత సాధించడం, బాల్య వివాహాలు నిరోధించడం , మహిళా స్వయం నిర్ణయ అధికారం తో దేశ ప్రగతి సాధ్యమని వివరించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుక్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖతోపాటు మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ , స్వచ్ఛంద సేవా సంస్థలు మెప్మా, విద్యాశాఖ, స్వయం సహాయక బృందాలు, సమాచార పౌర సంబంధాలు తదితర శాఖల సమన్వయం తో కృషి చేస్తే ఆరోగ్యవంతమైన సంతోషకరమైన కుటుంబాన్ని నిర్మించు కోవడంలో భాగస్వాములు అవుతామన్నారు. సర్వజన ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ మల్లేశ్వరి పాల్గొని కుటుంబ ప్రణాళికలో మహిళా పాత్ర ప్రాముఖ్యత వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాజిదా బేగం, జిల్లా సమాచార మరియుపౌర సంబంధాల అధికారి బాలకొండయ్య, ఆరోగ్య కార్యక్రమాల అధికారులు డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ ప్రసన్న భారతి, జాతీయ ఆరోగ్య మిషన్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సునీత, జిల్లా మాస్ మీడియా అధికారి ఈ. నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ ఆరోగ్య విద్యా అధికారులు గంగాధర్, వేణు, విజయ భాస్కర్, వెంకటేశ్వర,కిరణ్ న్యాయ సలహాదారు ఆషా రాణి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ గౌతమ్ స్కూల్ లో స్వచ్ఛంద్ర

**- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం**



గుడివాడ, జులై 18 ( అజయ్ నారగాని -నేటి శుభోదయ ) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం కృష్ణాజిల్లా గుడివాడలో పర్యటించారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం కేకేఆర్ గౌతమ్ స్కూల్ను సీఎం సందర్శించారు. తమ పాఠశాలకు వచ్చిన ముఖ్యమంత్రికి విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో బల్క్ వేస్ట్ జనరేటర్లను పరిశీలించారు. డైనింగ్ హాల్, వంటశాల, ఆహార తయారీ విభాగం, డంపింగ్ ప్రాంతాలను పరిశీలించారు. పాఠశాల సిబ్బంది తమ సంస్థలో అమలు చేస్తోన్న వ్యర్థాల నిర్వహణ విధానాన్ని ముఖ్యమంత్రికి వివరించారు. బల్క్ వేస్ట్ జనరేటర్ మార్గదర్శకాలను పూర్తిగా అమలు చేయాలని, పర్యావరణహిత వ్యర్థాల నిర్వహణను ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. అనంతరం స్కూల్ యాజమాన్యానికి బల్క్ వేస్ట్ జనరేటర్ ధృవపత్రాన్ని సీఎం అందజేశారు.



## గుడివాడలో సీఎం చంద్రబాబు పర్యటన. స్వర్ణ ఆంధ్ర

- స్వచ్ఛ ఆంధ్ర ప్రజావేదిక విజయవంతం
-ఏఎన్ఆర్ హెలిప్యాడ్లో సీఎంకు మంత్రులు నారాయణ, సుభాష్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే రాము ఘన స్వాగతం
-ఎన్టీఆర్ స్టేడియంలో హర్షధ్వానాల మధ్య సీఎం చంద్రబాబుకు ప్రజల జైజైలు
-వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్ తిలకించిన సీఎం చంద్రబాబులి)
-స్వర్ణ పంచాయతీ ఉద్యోగులు, మున్సిపల్ కమిషనర్లకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు అందజేత
-గుడివాడ ఆర్టీసీ బస్టాండ్కు అన్నే దంపతులు 3 కోట్ల విరాళం... సీఎంకు చెక్కు అందజేతలి)
-గుడివాడ సభ విజయవంతానికి కీలకంగా వ్యవహరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
-వేదికపై మంత్రులు, ఎమ్మెల్యేలు, పారిశుధ్య కార్మికులతో కలిసి కూర్చున్న సీఎం చంద్రబాబు



గుడివాడ జులై 18 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం గుడివాడలో పర్యటించారు. ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన ప్రజావేదిక సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.ఉదయం ఏఎన్ఆర్ కళాశాల హెలిప్యాడ్కు చేరుకున్న సీఎంకు మంత్రులు నారాయణ, సుభాష్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఘన స్వాగతం పలికారు. వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, బోడే ప్రసాద్, ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జిల్లా టీడీపీ అధ్యక్షుడు విరంకి గురుమూర్తి, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరావు, జిల్లా ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ కూటమి నాయకులు సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికారు.హెలిప్యాడ్ నుంచి రోడ్డు మార్గాన ఎన్టీఆర్ స్టేడియంలోని ప్రజా వేదికకు చేరుకున్న సీఎంకు ప్రజానీకం జైజైలతో స్వాగతం పలికారు. స్టేడియం ప్రాంగణమంతా హర్షధ్వానాలు మార్మోగాయి.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సీఎం అమృత్ 2.0 ఎ. ఐ. యు. డి. ఎఫ్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆన్ లైన్ వర్కర్స్ మానిటరింగ్ సిస్టమ్, జి.ఎం.సీలు ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీ, మెప్మా స్టాల్స్ను తిలకించారు. ప్రదర్శనలో ఏర్పాటుచేసిన వేనీగండ్ల లక్ష్మీ ప్రసన్న సోలార్ యూనిట్ ప్రాసెసింగ్ స్టాల్ ఉత్పత్తులు పరిశీలించి అభినందించారు.స్వర్ణ పంచాయతీ ఉద్యోగులు, మున్సిపల్ కమిషనర్లకు స్వచ్ఛ అవార్డులు అందజేశారు. ఆపరేషన్ క్లిన్ స్వీప్పై ముద్రించిన కాఫీ టేబుల్ బుక్ను కూడా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్లను, వివిధ పురపాలక సంఘాల్లో ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్లు, నెల్లూరు, గుంటూరు కార్పొరేషన్ల పరిధిలో 126 కాలుష్య రహిత ఈ-ఆటోలను వర్చువల్గా ప్రారంభించారు. 8 పురపాలక సంఘాల ప్రజలు, నాయకులతో వర్చువల్గా మాట్లాడిన సీఎం, ప్లాంట్ల ద్వారా కలిగే ప్రయోజనాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.వేదికపై మంత్రులు, ఎమ్మెల్యేలు, పారిశుధ్య కార్మికులతో కలిసి కూర్చున్న సీఎం, భారీగా హాజరైన ప్రజానీకానికి అభివాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కీలకంగా వ్యవహరించారు. సీఎం పర్యటన విజయవంతానికి ఏర్పాట్లు చేయడంతో పాటు, ప్రజలతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి అన్నే నరసింహారావు, పుష్ప లీలావతి దంపతులు 3 కోట్ల విరాళ చెక్కును తుమ్మల రాంప్రసాద్ ద్వారా సీఎంకు అందజేశారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి కూడా వారు 3 కోట్లు విరాళం ఇచ్చారు.అమరావతి రాజధాని నిర్మాణానికి ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మనుమడు నిర్వాన్ గణేష్ తన కిడ్డీ పార్టీ నిధులు సీఎం కి ఇవ్వగా కోడలు సాయి శ్వేతా రెండు బంగారు గాజులను విరాళంగా అందించారు. దాత అన్నే నరసింహారావు, పుష్ప లీలావతి దంపతులు, ఎలవర్తి కుటుంబ సభ్యుల స్ఫూర్తి ప్రతి ఒక్కరిలో ఉండాలని సీఎం చంద్రబాబు సభ ముఖంగా పిలుపునిచ్చారు.మున్సిపల్ కార్మికులకు స్వచ్ఛ ఆంధ్ర పురస్కారాలను ఆయన అందించారు.కలెక్టర్ బాలాజీ, రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి ఉన్నతాధికారులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



## మనమంతా కలసికట్టుగా స్వచ్ఛ పుట్టపర్తిగా తీర్చిదిద్దుదాం

**ప్లాస్టిక్ రహిత లక్ష్యంగా కృషి చేద్దాం.**



విద్యార్థులతో కలిసి స్వచ్ఛంద్రా కార్యక్రమంలో భాగంగా మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె,డీఈఓ కిష్టప్ప ,పంచాయతీ రాజ్ శాఖ అధికారులుకొత్తచెరువులో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చీపురుపట్టి ఊడ్చిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లెవిద్యార్థులతో కలసి ప్రభుత్వ పాఠశాల గోడలపై పెయింటింగ్ వేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

కొత్తచెరువు పాఠశాల మైదానంలో విద్యార్థులతో కలసి స్వచ్ఛంద్రా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు విద్యాశాఖ అధికారులు కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు.

అనంత పురం బ్యూరో జూలై 18 నేటి శుభోదయ:స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా మనమంత కలిసికట్టుగా కృషి చేద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విద్యార్థులకు సూచించారు.అదే విధంగా పుట్టపర్తి నియోజకవర్గాన్ని పరిశుభ్రమైన, ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మూడవ శనివారం లో భాగంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా కొత్తచెరువులో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,డీఈఓ కిష్టప్ప,విద్యాశాఖ అధికారులు,పంచాయతీ రాజ్ అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్లాస్టిక్ రహిత పుట్టపర్తి నియోజకవర్గ లక్ష్యంగా కొత్తచెరువు నెహ్రూ సర్కిల్ లో విద్యార్థులతో కలసి మానవహారంగా ఏర్పడి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం చీపుర్లు పట్టుకుని పరిసరాలను స్వయంగా శుభ్రం చేస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.అక్కడే సమీపంలోని జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే తల సింధూర రెడ్డి విద్యార్థులతో కలిసి నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృషితో ఏపీలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి ఏటా తల్లి ఖాతాలో 15 వేల జమ, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర పథకం ద్వారా విద్యార్థి కిట్లు, విద్యార్థులకు డొక్కా సీతమ్మ పథకం ద్వారా నాణ్యమైన రుచి శుచికరమైన మధ్యాహ్నం భోజనం,కోడిగుడ్లు పంపిణీ సక్రమంగా అందుతున్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ పాఠశాల గోడలపై విద్యార్థులతో కలిసి స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ సందేశాలను ప్రతిబింబించేలా పెయింటింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొన్నారు. అలాగే పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, “స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమం కాదు. ప్రతి ఇంటి నుంచి, ప్రతి పాఠశాల నుంచి, ప్రతి గ్రామం నుంచి ప్రారంభమయ్యే ప్రజా ఉద్యమం. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పరిశుభ్రతను అలవాటుగా మార్చుకుంటేనే స్వర్ణాంధ్ర లక్ష్యం సాధ్యమవుతుంది” అని పేర్కొన్నారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, పరిశుభ్రమైన గ్రామాలు, పచ్చని వాతావరణం సమాజ ఆరోగ్యానికి ఎంతో అవసరమని, యువత, విద్యార్థులు స్వచ్ఛత ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) కిష్టప్ప, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వలిపీ శ్రీనివాసులు, సాలెక్కగారి శ్రీనివాసులు,రామకృష్ణ ,కాళహస్తి ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, ప్రకాష్, భాస్కర్ , రాజు ,సురేష్ ,సుధాకర్ , రమేష్ రెడ్డి, కిష్టప్ప ,శివప్రసాద్ , హరిప్రసాద్ , నాగేంద్ర ప్రసాద్ కూటమి పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుడివాడలో 48వ కార్యకర్తల సమావేశం

-నియోజకవర్గ పార్టీశ్రేణులతో సీఎం చంద్రబాబు సమీక్ష
-కార్యకర్తలతో ఉత్సాహంగా మాట్లాడి దిశా నిర్దేశం చేసిన సీఎం.
-నేడు గుడివాడలో వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్... చాలా ఆనందంగా ఉంది - సీఎం
-ఇక్కడ పార్టీ శ్రేణుల్లో చక్కటి వెబ్ కనిపిస్తుంది: సీఎం
-ఒక నాయకుడి నియోజకవర్గాన్ని చెడగొడితే....మరో నాయకుడు మంచిగా మార్చాడు: సీఎం
-తప్పులు చేస్తే 151 సీట్లు 11కి పడ్డాయి. మనం అలా చేయొద్దు:సీఎం
-తండ్రి సమానులు చంద్రబాబు అడుగుజాడల్లో నడుస్తా-ఎమ్మెల్యే రాము




సీఎం మెప్పు, ప్రజలు, కార్యకర్తల మన్ననల కోసం నిరంతరం కృషి చేస్తున్నా: ఎమ్మెల్యే రాము

ఎమ్మెల్యే రాముపై... సీఎం ప్రశంసలు

గుడివాడ, జులై 18 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఫోటోల కోసం ట్యాంకర్లు తిప్పలేదు... రాము అభివృద్ధి చూపించాడు.డంప్ యార్డ్ ప్రాంతాన్ని 'ఐ లవ్ గుడివాడ'గా మార్చారు.రాముకు ప్రజలంటే ప్యాషన్... సొంత డబ్బుతో రాజకీయం చేస్తున్నారు.

ఒకప్పటి గుడివాడ - ఇప్పటి గుడివాడకు చాలా మార్పు చూశాను.

గుడివాడలో శాశ్వతంగా టీడీపీ జెండా ఎగురుతుంది.ఎమ్మెల్యే రామును చూడగానే ఎన్డీఏ శ్రేణులు ఆత్మీయత చూపుతున్నారు.

సీఎం చంద్రబాబు కామెంట్స్

ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేస్తే విజయం శాశ్వతం. 360 డిగ్రీల్లో ఆలోచించి పనిచేయాలి.2004లో సమన్వయంతో పనిచేసి ఉంటే రాష్ట్రం మరోలా ఉండేది.కార్యకర్తలు అలిగినప్పుడే పార్టీ ఓడిపోయింది.టీడీపీ నాకు అతి పెద్ద కుటుంబం... మీకు అండగా ఉంటా.2024 ఎన్నికల కంటే బెటర్ మెజారిటీ వస్తుంది.వారానికి 3 గంటలు డేటా, నివేదికలు పరిశీలిస్తున్నా.కార్యకర్తల ఇబ్బందులు, ఎమ్మెల్యేల పనితీరుపై నిరంతరం సమీక్ష.క్రమశిక్షణ

- సంక్షేమంపై వ్యాఖ్యలుఒక వ్యక్తి తప్పు మొత్తం పార్టీకి చుట్టుకుంటుంది.తప్పు చేస్తే ఎవరైనా ఒకటే... చర్యలు తప్పవు.151కి మించి సీట్లు పెరిగేలా క్రమశిక్షణతో పనిచేద్దాం.వెల్ఫేర్ను నెక్స్ట్ లెవల్కు తీసుకెళ్తాం.2-3 రోజుల్లో మై హెల్త్ యాప్ ప్రారంభిస్తాం.ఎడ్యుకేషన్, ఎంప్లాయ్మెంట్, స్కిల్ డెవలప్మెంట్ అమలు చేస్తాం.కార్యకర్తలకు అండగా ఉంటాం... వెనుకడుగు వేయం.ఆఫీస్ నుండి కాదు...

ఇప్పుడు ఫీల్డ్లో ఉంటున్నాం.

“జై తెలుగుదేశం” నినాదంతో ప్రసంగం ప్రారంభించి..జై కార్యకర్త” నినాదంతో ప్రసంగం ముగించిన సీఎం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వ్యాఖ్యలుఈ రోజు గుడివాడ చరిత్రలో గొప్ప రోజు.అభివృద్ధి ప్రదాత చంద్రబాబు రోజంతా గుడివాడలో ఉన్నారు.గుడివాడలో రెండేళ్లలో చేసిన పనులు గత 20 ఏళ్లలో చేయలేదు.సమావేశంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తతో సీఎం ఫోటో దిగి అభినందించారు. సమావేశ వేదికపై మంత్రులు వాసంశెట్టి శుభాష్, కొల్లు రవీంద్ర, జిల్లా టిడిపి అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి కూర్చున్నారు. సమావేశంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు పంద్రాజు సాంబయ్య, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, పోలవరపు వెంకటరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి, నియోజకవర్గ పరిధిలోని టిడిపి ముఖ్య నాయకులు, నియోజకవర్గ పరిధిలోని పార్టీ అన్ని విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వచ్ఛత పాటిస్తేనే ఆరోగ్యం




. అనంత పురం బ్యూరో జూలై 18 నేటి శుభోదయ:పరిశుభ్రత, స్వచ్ఛత పాటించడం ద్వారా అంటూ వ్యాధులనుండి కాపాడుకోవచ్చని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహణ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం పరిసరాల్లో కార్యాలయ సిబ్బంది తోపాటు ఆయన స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని స్వచ్ఛ సేవ అందించారు. స్వచ్ఛ కార్యక్రమంలో నేషనల్ హెల్త్ మిషన్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పరిపాలనాధికారి గిరిజ మనోహర్ రావు, జిల్లా మాస్ మీడియా అధికారి ఈ. నాగరాజు, డాక్టర్ సురేందర్ రెడ్డి ,సూపర్డెంట్ శ్రీనివాసులు, మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

## జోగుపర్తి ఆశ్లేష జన్మదినం సందర్బంగా పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపణీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 4 వ డివిజన్ బిఆర్ ఎస్ అధ్యక్షులు జోగుపర్తి ప్రభాకర్ రావు కూతురు ఆశ్లేష జన్మదినం సందర్భంగా శనివారం పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపణీ చేశారు. జోగుపర్తి ఆశ్లేష పుట్టినరోజు శుభ సందర్భంగా నాలుగవ డివిజన్ మున్సిపల్ వర్కర్ల తోపాటు నాలుగు డివిజన్ జవాన్ అయిన నాగుబాయ్ కి కూడా అందరికీ నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర మాజీ డిప్యూటీ ఛైర్మెన్ బత్తుల మురళి ప్రసాద్, మచ్చా నరేందర్ తో కలిసి నూతన దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు తొట్టి కొమరయ్య, శ్రీనివాసరెడ్డి పూర్ణ, దుర్గ ప్రసాద్,చామకూరి వెంకన్న, చంద్రమౌళి, జహంగీర్, రామకృష్ణ, వీరబాబు, మాలోతు శ్రీను, బట్టు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ రెయిన్ బో బడి బుడ్డోడి టాలెంట్ కు తెలంగాణ అవామి ఫిదా

**– పొడువును కొలిచే పరికరంను కనుగొన్న కూసుమంచి "గ్లోబల్ రెయిన్ బో " పాఠశాల విద్యార్థి యశ్వంత్– రెయిన్ బో పాఠశాల అధినేత ఎండి. ఎర్షద్ అహ్మద్, విద్యార్థి యశ్వంత్ కు ప్రశంసలు**



ఖమ్మం, నేటి శుభోదయ :::ప్రతి విద్యార్థిలో ఏదో ఒక టాలెంట్ ఉండే ఉంటుంది.. అది చదువులోనైనా... క్రీడలోనైనా... జనరల్ నాలెడ్జ్ లోనైనా.. కానీ తొమ్మిదో తరగతి చదివే ఒక బుడ్డోడు తనకు తన మస్తిష్కంలో నుంచి ఉద్భవించిన ఒక యోచనను తన పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులతో పంచుకొని.. వారి సహకారంతో భారతదేశ ప్రజానీకానికి ఉపయుక్తంగా మారిన ఒక వస్తువును కనుగొన్నాడు.. ఇంతకీ ఆ బుడ్డోడు ఎవరు? ఎంటా వస్తువు.. ఏ ఊరు ఏ స్కూల్లో చదువు తున్నాడు..? అనేకదా మీ సందేహం. ఇంకెవరండి ఇదిగో చదివేయండి. ఖమ్మం జిల్లా కూసుమంచి మండల కేంద్రంలో గల గ్లోబల్ రెయిన్ బో పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి పి. యశ్వంత్ తన ప్రతిభను చాటుతూ సెన్సార్ సాంకేతికత ఆధారంగా పొడవును కొలిచే ఒక వినూత్న పరికరాన్ని ఉపాధ్యాయుల సహాయంతో కనుగొని ఆవిష్కరించాడు.ఈపరికరం ద్వారా ఒక వస్తువు పొడవును,ఒక ప్రదేశం ,పొడవును అత్యంత సులభంగా, వేగంగా కొలవవచ్చు. కొలిచిన పొడవును నేరుగా డిజిటల్ డిస్ ప్లే పై కనిపించేలా దీనిని రూపొందించడం విశేషం. ఈ పరికరం గరిష్ఠంగా 5 మీటర్ల వరకు పొడవున ఖచ్చితంగా కొలిచి డిస్ ప్లే లో చూపించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఆధునిక సెన్సార్ సాంకేతికతను ఉపయోగించి రూపొందించిన ఈ ఆవిష్కరణ విద్యార్థి సృజనాత్మకతకు, శాస్త్రీయ ఆలోచనా విధానానికి నిదర్శనంగా నిలిచింది. దీనిని ? 800/- ఖర్చుతో రూపొందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎండీ ఏర్షాద్ అహ్మద్ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందిస్తూ, చిన్న వయస్సులోనే ఇలాంటి వినూత్న ఆవిష్కరణ చేయడం ఎంతో గర్వకారణమన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా ఆసక్తి, సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు "గ్లోబల్ రెయిన్బో పాఠశాల" ఎల్లప్పుడూ ముందు వుంటుందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని శాస్త్రీయ ఆవిష్కరణలు చేసి పాఠశాలకు, తల్లి దండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకు రావాలని విద్యార్థి యశ్వంత్ ను పాఠశాల అధినేత ప్రత్యేకంగా అభినందించారు.. ఈమేరకు కూసుమంచి మండల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, రాజకీయేతర, రాజకీయ నాయకులు, మేధావులు, విద్యావంతులు, జర్నలిస్టులు, ఉద్యమ కారులు, ప్రొఫెసర్లు బుడ్డోడి టాలెంట్ కు సలాం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# అందరూ చేయూతనివ్వండి

**వింత వ్యాధితో బాధపడుతున్న చిన్నారి ప్రాణాలను కాపాడుకుందాం**



అనంత పురం జూలై 18 నేటి శుభోదయ :అందరూ సహకరించండి, ప్రతి ఒక్కరూ మానవత్వంతో సహాయ సహకారాలు అందించి మూడు నెలల చిన్నారి ప్రాణాలను కాపాడుకుందాం అంటూ పలువురు దాతలు ముందుకొస్తున్నారు. అనంతపురం నగరంలోని మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి చేతుల మీదుగా చిన్నారి తల్లికి ఆర్థిక సాయాన్ని అందించారు. ఆ చిన్నారికి కేవలం మూడు నెలల వయసు మాత్రమే, లోకం కూడా సరిగా తెలియని ఆ పసికందు ఇప్పుడు ప్రాణాల కోసం పోరాడుతోంది.ఆ చిన్నారికి ఎస్ఎం ఏ టైప్–1 అనే వింత వ్యాధి నిర్ధారణ అయింది. ఈ చికిత్స కోసం సుమారు ?17 కోట్ల వరకు ఖర్చు అవసరం.ఒక్క రూపాయి కావచ్చు... వంద రూపాయలు కావచ్చు... మీరిచ్చే ప్రతి చిన్న విరాళం ఆ చిన్నారి ప్రాణాలను కాపాడే ఆశాకిరణం అవుతుంది. మనం అందరం కలిసి ఆ చిన్నారికి జీవించే అవకాశాన్ని కల్పిద్దాం. ప్రతి ఒక్కరూ సహకరించండి చేయూతను అందించండి. అనంతపురం జిల్లా రాయల్ చెరువు గ్రామానికి చెందిన మూడు నెలల శిశువు వింత వ్యాధితో బాధపడుతోంది కాబట్టి ఆ పాప ప్రాణాలను కాపాడేందుకు అందరూ ముందుకు రావాలని చిన్నారి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.బ్యాంక్ డీటెయిల్స్ ఎలా ఉన్నాయి. రాచ మల్లు నవీన్ కుమార్ రెడ్డి, బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్ 30830783425ఎస్ బి ఐ ఎన్ 0011125 రాయలచెరువు.

# బురుగుపూడిలో ఘనంగా
# స్వర్గీయ చింతల వీర్రాజు 11వ వర్ధంతి వేడుకలు..!!

**చింతల కోమలి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, పారిశుద్ధ్య కార్మికులకు వస్త్ర దానం.**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);కోరుకొండ మండలం బురుగుపూడి గ్రామానికి చెందినస్వర్గీయ చింతల వీర్రాజు 11వ వర్ధంతిని పురస్కరించుకుని చింతల కోమలి ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక ప్రజల కోసం ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులచే ఉచితంగా కంటి పరీక్షలు, దంత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అలాగే క్యాంపునకు వచ్చిన వారికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు చేసి తగిన వైద్య సలహాలు అందించారు.పారిశుద్ధ్య కార్మికులకు వస్త్ర దానం జరిపారు.ఈ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని సమాజ శుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను చింతల కోమలి ప్రత్యేకంగా అభినందించారు. వారి సేవలను గుర్తిస్తూ, వారికి దుస్తులను (బట్టలను) పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చింతల కోమలి మాట్లాడుతూ... స్వర్గీయ చింతల వీర్రాజు ఆశయ సాధనలో భాగంగానే ప్రతి ఏటా ఈ విధమైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. నిరుపేదలకు వైద్య సహాయం అందించడం, సమాజం కోసం కష్టపడే పారిశుద్ధ్య కార్మికులను ఆదుకోవడంలోనే నిజమైన తృప్తి ఉందన్నారు. భవిష్యత్తులో కూడా వీర్రాజు గారి స్మారకార్థం మరిన్ని సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య బృందం, స్థానిక ప్రముఖులు, లబ్ధిదారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని, ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుడ్డిగ సత్యనారాయణ, స్థానిక పెద్దలు, బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ వారికి పసుపు, కుంకుమలు, గాజులు, చీర,సారెలతో తరలి వస్తున్న భక్తులతో పోటెత్తిన ఇంద్ర కీలాద్రి



విజయవాడ, జూలై 18 (నేటి శుభోదయ):–ఆషాఢ సారె నాల్గవ రోజు శనివారం శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో మహిళల రద్దీ విశేషంగా పెరిగింది. సాయంత్రం 5. 30 గంటల వరకు 21 సారె బృందాలు రాగా, సదరు బృందాలలో 11,613 మంది భక్తులు సారె సమర్పించారు.దేవస్థానం వారు భవానీ అనుగ్రహ దర్శన్ క్యూ లైన్ (100/– దర్శనం లైన్ ) సారె భక్తులకు కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శీనానాయక్, దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 'సీఎస్ఆర్'తో మౌలిక సదుపాయల కల్పన

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**సీఎం చంద్రబాబు కృషితో రాయలసీమకు పరిశ్రమల రాక... పరిశ్రమల స్థాపనతో వెల్లువెత్తున్న సీఎస్ఆర్ ఫలాలు.. గ్రామాల్లో అభివృద్ధి పనులకు మార్గం సుగమం.. గత పాలకులకు సీఎస్ఆర్ అంటే తెలియదు.. కియా వెళ్లగొట్టడానికి జగన్ కుట్ర : మంత్రి సవిత.. రొద్దంలో రూ.6 కోట్లతో పీహెచ్స్ భవనానికి శంకుస్థాపన.. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ బీకే పార్థసారథి, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**



అనంత పురం బ్యూరో జూలై 18 నేటి శుభోదయ: పెద్ద ఎత్తున పరిశ్రమ స్థాపనతో సీఎఎస్ఆర్ ఫండ్స్ వెల్లువెత్తుతున్నాయని, ఆ నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయల కల్పన సాధ్యమవుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.పరిశ్రమలంటేనే సీబీఎన్ అని, సీబీఎన్ అంటే పరిశ్రమలని అన్నారు. గత పాలకులు పరిశ్రమలు వెళ్లగొట్టారని, వాళ్లకు సీఎస్ఆర్ ఫండ్స్ అంటే ఏమిటో కూడా తెలియదని ఎద్దేవా చేశారు. పెనుకొండ నియోజక వర్గంలో సీఎస్ఆర్ నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నామని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా రొద్దం మండల కేంద్రంలో రూ.6 కోట్లతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆసుపత్రి భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథి, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ, రొద్దంలో పీహెచ్సీ నిర్మాణానికి రూ.6 కోట్ల సీఎస్ఆర్ నిధులు అందజేసిన బెల్ ఎలక్ట్రానిక్ పరిశ్రమ డెరెక్టర్ రజినీశ్ శర్మకు, ఆ సంస్థ ప్రతినిధి సంజయ్ అగర్వాల్ కు ధన్యవాదాలు తెలియజేశారు. పాలసముద్రం చెరువు అభివృద్ధికి కూడా సహకరించాలని కోరారు. పెనుకొండలో రూ.12 కోట్ల సీఎస్ఆర్ ఫండ్స్ తో ఐటీఐ కళాశాల నిర్మిస్తున్నామన్నారు. జిల్లాలో విస్తృతంగా పరిశ్రమల స్థాపనతో సీఎస్ఆర్ ఫండ్స్ వెల్లువెత్తుతున్నాయన్నారు. దీనివల్ల గ్రామాల్లో మౌలిక సదుపాయలను, అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు.

### వాళ్లకు సీఎస్ఆర్ అంటే తెలిసా..

రాయలసీమను పారిశ్రామిక హబ్ గా సీఎం చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు. రాయలసీమలోని అన్ని జిల్లాల్లోనూ విస్తృతంగా పరిశ్రమలు నెలకొల్పోతున్నారన్నారు. స్టీల్ ప్లాంట్, దాల్మియా సిమ్మెంట్ పరిశ్రమ విస్తరణ, రాయల్ ఇన్ ఫీల్డ్ ద్విచక్ర వాహనాల తయారీ పరిశ్రమ, యుద్ధవిమానాల తయారీ పరిశ్రమ, కియా కార్ల పరిశ్రమ సహా సోలార్ , డ్రోన్ల తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ పరిశ్రమల స్థాపనతో ఆదాయం, ఉపాధి అవకాశాలతో పాటు సీఎస్ఆర్ ఫండ్స్ అనే ఫలాలు కూడా అందుతున్నాయన్నారు. పరిశ్రమలు అందజేసే సీఎస్ఆర్ నిధులతో ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. గత పాలకులకు సీఎస్ఆర్ ఫండ్స్ వినియోగించుకునే అవగాహన కూడా లేదన్నారు. వైసీపీ నాయకులకు సీఎస్ఆర్ ఫండ్స్ అంటే ఏమిటో తెలియదు... దోచుకోవడం దాచుకోవడం తప్ప వారికేం తెలుసు.. అంటూ మంత్రి సవిత ఎద్దేవా చేశారు.

### కియాపై జగన్ కుట్రలి

పెనుకొండ సమీపంలో ఏర్పాటు చేసిన కియా కార్ల పరిశ్రమతో వేలాది మందికి ఉపాధి లభిస్తోందని మంత్రి సవిత తెలిపారు. ఎంతో శ్రమ కోర్చి కియా పరిశ్రమను సీఎం చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయలేని అసమర్థ జగన్... కియా పరిశ్రమను వెళ్లగొడతానని కుట్ర పన్నారన్నారు. కాని, ఆయన వల్ల కాలేదన్నారు. ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా, యువతకు ఉపాధి కల్పించాలని, పారిశ్రామికంగా రాష్ట్రాన్ని నిలబెట్టాలని సీఎం చంద్రబాబునాయుడు పెద్ద ఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు.

### ఈ నెల 22న తల్లికి వందనం అమలులి

సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తోందని మంత్రి సవిత తెలిపారు. దీనిలో ఈ భాగంగా ఈ నెల 22వ తేదీన తల్లికి వందనం నిధులు జమ చేయనున్నట్లు తెలిపారు. ఇంటిలో ఎందరు చదువుకున్న బిడ్డలుంటే, అందరికీ తల్లికి వందనం అమలు చేస్తున్నామన్నారు. రొద్దం పెద్ద చెరువు అభివృద్ధికి రూ.3.50 కోట్లు మంజూరయ్యాయన్నారు. పెనుకొండ నియోజక వర్గంలో అయిదు అంగన్వాడీ కేంద్రాలకు భవనాలు మంజూరయ్యారన్నారు. సీఎస్ఆర్ ఫండ్స్ తో ఈ భవనాలను నిర్మించనున్నామన్నారు. అంతకుముందు రొద్దం మండల కేంద్రంలో పీహెచ్సీ భవన నిర్మాణ పనుల ప్రారంభానికి విచ్చేసిన మంత్రి సవితకు, ఇతర ప్రజాప్రతినిధులకు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు ఘన స్వాగత పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోదావరిలో ఘోర విషాదం....

**నదిలో చేపల వేటకు వెళ్ళి ఐదుగురు గిరిజనులు మృతి..వేటకు వెళ్లిన 11మందిలో ఆరుగురు సురక్షితం.. మృతుల్లో ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులు..పోలవరం జిల్లా యటపాక మండలం గొల్లగూడెం గోదావరి రేవు వద్ద జరిగిన దుర్ఘటన..మృతులు అంతా గోమ్ము కొత్తగూడెం గ్రామస్థులు..ఘటన పై డిప్యూటీ సీ ఎం పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి..**



చింతూరు డివిజన్ నేటి శుభోదయ:పోలవరం జిల్లా యాటపాక మండలం తోటపల్లి గ్రామ శివారు త్రిపుర పెంటవీడు గ్రామ పంచాయతీ పరిధిలో గల గొల్లగూడెం వద్ద శనివారం గోదావరి నదిలో చేపల వేటకు వెళ్ళి నదిలో గల్లంతు అయి ఐదుగురు గిరిజనులు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే యాటపాక మండలం గోమ్ముకొత్తగూడెం గ్రామానికి చెందిన 11మంది పక్క గ్రామం అయినా గొల్లగూడెం వద్ద గోదావరి నదికి ఉదయం చేపల వేటకు వెళ్లారు.శుక్రవారం వర్షం ఎక్కువగా పడటంతో చేపలు ఎక్కువగా దొరుకుతాయి అన్న ఆలోచనతో అందరు కలిసి చేపల వేటకు వెళ్లినట్లు తెలుస్తుంది.ఈ క్రమంలో బారు వలతో చేపలు పట్టే క్రమంలో లోతు అంచనా వెయ్యలేక లోతు ప్రాంతానికి ఒక్కసారిగా వెళ్లగా వరద ఉధృతికి 11మందిలో ఆరుగురు వరద ఉధృతిలో నదిలో కొట్టుకుపోగా అందులో ఒకరు బయటపడ్డారు. మిగిలిన ఐదుగురు నదిలో మునిగి చనిపోయారు.మొత్తంగా వెళ్లిన వారిలో ఆరుగురు సురక్షితంగా భయటపడ్డారు. మిగిలిన ఐదుగురు మృతిచెందారు.

### ఐదుగురు మృతదేహాలు లభ్యం:

గల్లంతు అయినా విషయం తెలిసిన వెంటనే పోలీస్, రెవిన్యూ, గ్రామస్తులు అందరు కలిసి మృతదేహాలు కోసం గాలింపు చర్యలు చేపట్టగా ఘటన జరిగిన కొద్దిసేపటికే మృతదేహాలు దొరికాయి. మృతుల్లో ముగ్గురు మహిళలు ఇద్దరు పురుషులు ఉన్నారు.మృతుల వివరాలు ఉయిక లక్ష్మి (32),తుర్రం భారతి (35),ఉయక సుశీల (27),బాసిబోయిన బాలరాజు (38),ఉయిక రమేష్ (24) ఉన్నారు.

### గ్రామంలో విషాద ఛాయలు

ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు మృతి చెందడంతో గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. మృతులా బంధువులు,కుటుంబ సభ్యులు అందరు ఒక్కసారిగా నది ఒడ్డున కన్నీరు మున్నీరుగా విలపించడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామంలో రోదనలు మిన్నంటాయి. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజల సహకారంతోనే స్వచ్ఛ విశాఖ సాధ్యం..!!

**– స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్రే లక్ష్యంగా పరిశుభ్రమైన, పచ్చని విశాఖ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలి. బల్క్ వేస్ట్ జనరేటర్లు శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణకు బాధ్యత వహించాలి. భావితరాలకు స్వచ్ఛ మైన పర్యావరణాన్ని అందించడం మనందరి బాధ్యత**

రాష్ట్ర ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు)



( నేటి శుభోదయ జులై : 19 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర" కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన, పచ్చని, ఆరోగ్యవంతమైన విశాఖ నగర నిర్మాణానికి ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) పిలుపునిచ్చారు.శనివారం ఆయన జీవీఎంసీ ఆధ్వర్యంలో వెస్ట్ జోన్ 60వ వార్డు, శ్రీహరిపురం ఎం,ఐ,జీ ఉడా కాలనీ పార్కులో నిర్వహించిన స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్లు ఎం. నాగలక్ష్మి, బొత్స రామిరెడ్డి, ఏపీయూఎఫ్ఐడీసీ డైరెక్టర్ అంగ దుర్గాప్రసాంతి, జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, పచ్చదనం, సుస్థిర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు నగర సౌందర్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఈ నెల స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని "బల్క్ వేస్ట్ జనరేటర్ల ఎన్యుమరేషన్" అంశంపై ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రోజుకు 100 కిలోలకుపైగా ఘన వ్యర్థాలు ఉత్పత్తి చేసే సంస్థలు, 40 వేల లీటర్లకు పైగా నీటిని వినియోగించే సంస్థలు, లేదా 20 వేల చదరపు మీటర్లకు పైగా నిర్మాణ విస్తీర్ణం కలిగిన సంస్థలు బల్క్ వేస్ట్ జనరేటర్లుగా గుర్తించబడతాయని తెలిపారు. ఇటువంటి సంస్థలు ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026 , సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా తమ వద్దే వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించే బాధ్యత వహించాలని సూచించారు.అపార్ట్మెంట్లు, రెసిడెన్షియల్ హౌసింగ్ సొసైటీలు, హోటళ్లు, రెస్టారెంట్లు, షాపింగ్ కాంప్లెక్స్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, వివాహ మండపాలు, కన్వెన్షన్ సెంటర్లు వంటి బల్క్ వేస్ట్ జనరేటర్లు తమ వద్ద ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను తడి, పొడి, ప్లాస్టిక్ (శానిటరీ), ప్రత్యేక సంరక్షణ అవసరమైన వ్యర్థాలుగా వేర్వేరుగా సేకరించి శాస్త్రీయంగా నిర్వహించాలని కోరారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల వ్యాప్తి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను కాలువల్లో వేయడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి దోమల వ్యాప్తికి దారితీస్తుందని పేర్కొంటూ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత అలవాట్లను అలవరచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటిలో ఉత్పత్తి అయ్యే వంటింటి వ్యర్థాలతో సేంద్రియ ఎరువులు తయారు చేసి మిద్దె తోటలకు వినియోగించాలని, వర్షపు నీటిని సంరక్షించేందుకు ఇంకుడ గుంతలు ఏర్పాటు చేసి భావితరాలకు నీటి వనరులను కాపాడాలని సూచించారు.అనంతరం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్లు ఎం. నాగలక్ష్మి, బొత్స రామిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వ్యర్థాల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని పేర్కొన్నారు.జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల్లో పరిశుభ్రతపై మరింత అవగాహన కల్పిస్తూ, ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన విశాఖ నగర నిర్మాణానికి జీవీఎంసీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముందు ఎంఐజీ పార్కులో ఏర్పాటు చేసిన సీజనల్ వ్యాధుల నివారణ, ప్లాస్టిక్ నియంత్రణ, మిద్దె తోటల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, బల్క్ వేస్ట్ జనరేటర్ల బాధ్యతలు తదితర అంశాలపై ఏర్పాటు చేసిన అవగాహన స్టాల్స్ను ఎమ్మెల్యేతో పాటు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్లు ఎం. నాగలక్ష్మి, బొత్స రామిరెడ్డి, ఏపీయూఎఫ్ఐడీసీ డైరెక్టర్ అంగ దుర్గాప్రసాంతి, జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య, జోనల్ కమిషనర్ బి. హేమావతి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్...

# పార్టీ శ్రేణులకు అండగా జగన్ 2.0..!!

**– కూటమి వ్యతిరేక పాలనపై ప్రజల పక్షాన పోరాడుతాం!! సూపర్ యాప్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్**



( నేటి శుభోదయ జులై :19 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) వైసీపీలో ప్రతి నాయకుడికి కార్యకర్తకు 'జగన్ 2.0 సూపర్ యాప్' కొండంత అండగా నిలవనుందని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు శనివారం ఆశీల మెట్ట కార్యాలయంలో దక్షిణ వైసీపీ శ్రేణులతో కలిసి జగన్ 2.0 సూపర్ యాప్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ మాట్లాడుతూ రెడ్ బుక్ రాజ్యాంగం పేరిట నారా లోకేష్, చంద్రబాబు వైసిపి నేతలపై చేస్తున్న కక్షపూరిత అరెస్టులు, వేధింపులు ప్రజలు గమనిస్తున్నారన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ హక్కును తండ్రి కొడుకులు కాల రాస్తున్నారని మండిపడ్డారు. ప్రజా వ్యతిరేక విధానాలు చేస్తున్న కూటమి ప్రభుత్వంపై చేస్తున్న పోరాటంలో వైసిపి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి అండదండలతో ప్రతి నాయకుడు కార్యకర్త ప్రజల పక్షాన నిలబడతామన్నారు. సోషల్ మీడియాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పోస్టు చేస్తున్న కంటెంట్ను లక్ష్యంగా చేసుకుని అణిచి వేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచనల నుంచి ఈ సొంత డిజిటల్ వేదిక రూపుదిద్దుకుందని తెలిపారు. ప్రతి కార్యకర్త నిర్భయంగా తన అభిప్రా యాన్ని వ్యక్తపరచడానికి, పార్టీతో నేరుగా అను సంధానమై ఉండేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు రాజకీయ వేధింపులు, పోలీస్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్యకర్తలు 'డిజిటల్ డైరీ' ద్వారా నేరుగా తమ ఫిర్యాదులను నమోదు చేసుకునే సౌకర్యాన్ని ఈ యాప్లో కల్పించినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలోనూ స్థానిక సమ స్యలపై నాయకులు తక్షణమే స్పందించి, ప్రజలతో మమేకం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బిపిన్ జైన్, పచ్చిరిపిల్లి రాము,వార్డ్ ప్రెసిడెంట్ పీతల వాసు, దస్మంతుల మాణిక్యాలరావు,జిల్లా వైస్ ప్రెసిడెంట్ రేయ్ డేవిడ్ రాజు, జిల్లా జనరల్ సెక్రటరీ గనగళ్ల రామరాజు, జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర,జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కోనశంకర్,జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ చోడిపిల్లి శివ, సౌత్ యూత్ ప్రెసిడెంట్ తాడి రవితేజ,సౌత్ మహిళా ప్రెసిడెంట్ వాసుపల్లి బంగారమ్మ,సౌత్ గ్రీవెన్స్ సెల్ ప్రెసిడెంట్ మల్ల విజయ్,సౌత్ సోషల్ మీడియా ప్రెసిడెంట్ బేవార మహేష్, సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్, నోళ్ల చంటి, రూప, మాదాబత్తుల రమేష్,పులి, మాదుగుల నారాయణమూర్తి సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల ఆలయానికి విచ్చేసిన కలకత్తా చైర్మన్ జస్టిస్ అనిల్ కుమార్ శ్రీ వాత్సవ



విజయవాడ, జూలై 18 (నేటి శుభోదయ):-శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల ఆలయంలో శనివారం సాయంత్రం శ్రీ కనకదుర్గమ్మ వారి పంచ హారతులు సేవకు కలకత్తా ఐఆూ చైర్మన్ జస్టిస్ అనిల్ కుమార్ శ్రీ వాత్సవ విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేసి, అమ్మవారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను పండితులు అందజేశారు.

## రెజొనెన్స్ శ్రీనివాస నగర్ లో ఘనంగా పాఠశాల ఎన్నికలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల రెజొనెన్స్ శ్రీనివాస నగర్ పాఠశాలలో శనివారం ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థులలో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించే ఉద్దేశంతో నిర్వహించిన పాఠశాల విద్యార్థి సంఘం ఎన్నికలు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో ముగిశాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ నీలిమ ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడం ఎంతో అవసరమని, ఓటు హక్కు ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేయడానికే ఈ ఎన్నికలు నిర్వహించామని తెలిపారు. గెలిచిన ప్రతి లీడర్ పాఠశాల క్రమశిక్షణకు, తోటి విద్యార్థుల ప్రగతికి బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పాఠశాల డైరెక్టర్ నీలిమ నూతనంగా ఎన్నికైన లీడర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పదవులు అనేవి కేవలం హోదా కోసం కాదని, బాధ్యతతో కూడుకున్నవని గుర్తుచేశారు. పాఠశాల కీర్తి ప్రతిష్టలను మరింత ముందుకు తీసుకెళ్లడంలో ఈ నూతన క్యాబినెట్ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి

### వార్ల ఆలయానికి విచ్చేసిన ఎ.పి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయ సూర్య



విజయవాడ, జూలై 18 (నేటి శుభోదయ):-శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల ఆలయంలో పంచ హారతులు సేవకు శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. జయ సూర్య విచ్చేసారు. దర్శనం అనంతరం వేద పండితులు వేదాశీర్వాదాన్ని అందజేసి, అమ్మవారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

## విజయవాడ విమానాశ్రయానికి మహర్దశ. ఏటీసీ టవర్-కమ్-టెక్నికల్ బ్లాక్ ను ప్రారంభించిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు



విజయవాడ, జూలై 18 (నేటి శుభోదయ):-విజయవాడ విమానాశ్రయం లో కొత్తగా నిర్మించిన ఏటీసీ టవర్-కమ్-టెక్నికల్ బ్లాక్‌ను శనివారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు ముఖ్యం గా విమానాశ్రయం విమాన ట్రాఫిక్ నిర్వహణ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి ఈ ప్రాంతంలో పెరుగుతున్న కార్యాచరణ అవసరాలకు మద్దతు ఇవ్వడానికి ఈ అత్యాధునిక సదుపాయం అభివృద్ధి ని ఏర్పాటు చేశారు ఇప్పటికే ప్రాజెక్ట్ విజయవంతంగా పూర్తి చేసి సంబంధిత అధికారుల నుండి తప్పనిసరి అయిన అన్ని చట్టబద్ధమైన, కార్యాచరణ, నియంత్రణ అనుమతులను పొందింది. ఈ సదుపాయం ఎయిర్ ట్రాఫిక్ సర్వీసెస్ (ఆూ), కమ్యూనికేషన్, నావిగేషన్, సర్వైలెన్స్ (ఐఊ) విధులు, ఇతర అనుబంధ సాంకేతిక కార్యకలాపాలకు అవసరమైన ఆధునిక మౌలిక సదుపాయాలు, అధునాతన కార్యాచరణ వ్యవస్థలతో కూడి ఉండనుంది విజయవాడ విమానాశ్రయంలో కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడానికి, వివిధ సాంకేతిక సేవల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడానికి, మరియు విమాన రాకపోకల కార్యకలాపాలను సురక్షితంగా, సమర్థవంతంగా నిర్వహించడానికి ఒక పటిష్టమైన వేదికను అందించేందుకు కొత్త ఏటీసీ టవర్-కమ్-టెక్నికల్ బ్లాక్‌ను ఎంపీ చిన్ని తో కలిసి కేంద్ర మంత్రి పరిశీలించారు. భవిష్యత్తులో విమానయాన వృద్ధికి, పెరుగుతున్న ప్రయాణీకుల, విమానాల రాకపోకలకు అనుగుణంగా విమానాశ్రయ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడానికి, దేశ విమానయాన సేవలను బలోపేతం చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిరంతరం కృషి చేస్తుంది.కొత్త ఏటీసీ టవర్-కమ్-టెక్నికల్ బ్లాక్ ప్రారంభోత్సవంతో, విజయవాడ విమానాశ్రయం ఇప్పుడు భవిష్యత్ కార్యాచరణ అవసరాలను తీర్చడానికి, సేవలు అందించడానికి మరింత మెరుగ్గా సన్నద్ధమైంది.భద్రత, సామర్థ్యం, అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూ, మెరుగైన విమాన ట్రాఫిక్ నిర్వహణ సేవలు అందుబాటులో ఉండనున్నాయి నూతనంగా నిర్మాణం జరుగుతున్న టెర్మినల్ భవనాన్ని నేరుగా కార్మికులు మరియు సిబ్బంది తో కలిసి పనులు జరిగే ప్రాంతాన్ని పరిశీలించి పురోగతిని తెలుసుకున్నారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ కేశినేని చిన్ని త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసి త్వరలో టెర్మినల్ను అందుబాటులోకి తీసుకురావాలని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఇది ఒక శుభ దినంగా భావించాలని తెలిపారు ఏటీసీ సెంటర్ ప్రారంభించడమే కాకుండా ఈనెల 25 నుండి ఇంటర్నేషనల్ కనెక్టివిటీ ని పెంచడం జరిగిందిఅని అన్నారు.ఈ అభివృద్ధి అంతా డబల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటినుండి పరుగులు పెట్టడం ప్రారంభించింది. ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ అంతా ఎయిర్పోర్టులో అత్యంత త్వరగా జరుగుతుందని ఎంపీ అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి అధికారంలోకి వచ్చిన నాటి నుండే ఢిల్లీ ఫ్లైటే కాకుండా హైదరాబాద్ మద్రాస్ బెంగళూరు కనెక్టివిటీని పెంచడమే కాకుండా ప్రతిరోజు ముంబైకి రెండు ఫ్లైట్లు నడిపే విధంగా తయారు చేయడం జరిగిందని తెలిపారు అతి త్వరలో ఆగస్టు 13 నుంచి వారణాసి, కలకత్తా సర్వీస్ ప్రారంభం కావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు మంత్రి రామ్మోహన్ ను ప్రత్యేకంగా కోరింది. దసరా నాటికల్లా నూతన టెర్మినల్ ను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రారంభించుకోవాలని కోరిన్నట్లు తెలిపారు. త్వరలో శబరిమలై వెళ్లే వారికి కొచ్చిన్ ఫ్లైట్ అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర మంత్రిని ప్రత్యేకంగా కోరినట్లు ఎంపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీ వల్లభనేని బాలశౌరి, కెవికె ప్రాజెక్ట్స్ ప్రతినిధులు, ఎయిర్పోర్ట్ డైరెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు

## ఎన్నడూ చూడని అభివృద్ధి విజయవాడ ప్రాంతంలో జరుగుతుంది

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, జూలై 18 (నేటి శుభోదయ):- తూర్పులోని 4 వ డివిజన్ లో సుమారు1.10 కోట్ల తో భారతి నగర్ మెయిన్ రోడ్డు కు బీటీ రోడ్డు శంకుస్థాపన, 10 వ డివిజన్ ఫన్ టైమ్స్ రోడ్డుకు సుమారు 1.92 కోట్లు తో సిసి రోడ్డుకు శనివారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు శంకుస్థాపనలు చేశారు 15వ ఆర్థిక సంఘం నిధులతో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో ఈ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని ), తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ సుమారుగా రెండు రోడ్లు కలిపి మూడు కోట్లకు పైగా వేయంతో 15వ ఆర్థిక సంఘం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో బీటీ, సిసి రోడ్డులకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం విజయవాడ నగరంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుందని రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టు కానీ ఇతర అభివృద్ధి కార్యక్రమాలు కానీ ఏదైనా పని సంపూర్ణ చేసి చూపించేది కూటమి ప్రభుత్వమేనని తెలిపారు గత ఐదు సంవత్సరాలు ఈ రాష్ట్రం విధ్వంసానికి గురైందని కోటమే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎయిర్పోర్టు పరిశ్రమలు రాజధాని నిర్మాణం లాంటి అనేక నిర్మాణాలు చేపట్టి ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తుందని తెలిపారు ఈ సందర్భంగా ఎంపి చిన్ని మాట్లాడుతూ డబల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి విజయవాడ ప్రాంతంలో ఎన్నడూ చూడని అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వశీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి జరుగుతుందని తెలిపారు విజయవాడ ప్రాంత అభివృద్ధి మొత్తం తెలుగుదేశం పార్టీ హయాంలోనే గతంలో జరిగింది ఇప్పుడు కూడా జరుగుతుందని అన్నారు ఏ ప్రాంతం అభివృద్ధికి నిధులు కావాలన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు మంజూరు చేసి అభివృద్ధిని అందరికీ దగ్గర చేస్తున్నారని తెలియజేశారు. శుక్రవారం, శనివారం తూర్పు లోనే 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామంటే కూటమి ప్రభుత్వ పరిపాలన ఏ విధంగా ఉందో ప్రజలందరికీ అర్థమవుతుంది స్ట్రామ్ వాటర్ డ్రైనేజీలే కానీ నీటి సమస్యలే కానీ కొండ ప్రాంత ప్రజలకు ఇల్లు రెగ్యులర్ చేయడమే కానీ ఇలా అభివృద్ధి కార్యక్రమాలు చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయని అన్నారు రాబోయే రోజుల్లో విజయవాడ ప్రాంతాన్ని ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని భవిష్యత్తు కూటమి ప్రభుత్వం అభివృద్ధితోనే సాధ్యమవుతుందని ఎంపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాస్తి సాంబశివరావు, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, వి గోపాలకృష్ణ,ఎం.సాయిబాబు,మిక్కిలినేని బుజ్జి,చలసాని రోజా,సౌజన్య,జాస్తి కృష్ణారావు,సురేంద్ర, డివిజన్ ప్రెసిడెంట్ మన్నే.జయప్రకాష్ సెక్రటరీ జగన్మోహన్ రావు, వై రమేష్ బొర్రా గాంధీ, రాజేంద్రప్రసాద్ దర్శిత్,రంగారావు, తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

### : రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి- పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన మంత్రి




ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: పాలేరు నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని, ప్రజలకు వీటి ఫలాలు త్వరితగతిన అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.కూసుమంచి క్యాంపు కార్యాలయంలో శనివారం పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పురోగతిపై ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి మంత్రి, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి, నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ నిర్మాణ, మౌలిక వసతుల పనులను ఇంజనీరింగ్ శాఖల వారీగా సమీక్షించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్ని పనులు మంజూరయినది, వాటిలో ఎన్ని పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభమయ్యాయి, ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఎన్ని పనులు పురోగతిలో ఉన్నాయి,సాంకేతిక లేదా ఇతర కారణాల వల్ల ఇంకా టెండర్ కాని పనులు ఎన్ని ఉన్నాయి అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. టెండర్లు నిలిచిపోయిన పనులకు అడ్డంకులను తొలగించి వెంటనే ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి అయ్యేలా అధికారులు కార్యాచరణ చేయాలన్నారు. అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీ లేదన్నారు. నిర్దేశిత గడువు లోపల పనులన్నింటినీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. పెండింగ్ బిల్లుల వివరాలు సమర్పించాలని మంత్రి తెలిపారు.అభివృద్ధి పనులు వేగంగా సాగాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం చాలా ముఖ్యమని మంత్రి అన్నారు. అధికారులు ఒకరితో ఒకరు చర్చించుకుంటూ, ఎక్కడైనా సమస్యలు



ఎదురైతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పనులకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు.ప్రజాదర్బార్ సందర్భంగా స్వీకరించిన దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చింది, ఎన్ని పరిష్కారం అయింది, ఇంకనూ ఎన్ని పెండింగ్ లో ఉన్నది అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారానికి నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో పూర్తిగా రీ సర్వే ప్రక్రియకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పాలేరు నియోజకవర్గం రాష్ట్రానికి ఆదర్శంగా రూపుదిద్దుకోవాలని మంత్రి అన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాస చారి, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, నియోజకవర్గ ఎంపీడీవోలు, తహశీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు,సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమం




చింతూరు డివిజన్ నేటి శుభోదయ:మహిళల భద్రత, సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పై శనివారం అవగాహనా కార్యక్రమం చింతూరు ఐ సి డి ఎస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యాక్రమం లో చింతూరు సి ఐ గోపాలకృష్ణ, మహిళా పోలీస్ స్టేషన్ సి ఐ కన్నపారాజు పాల్గొన్నారు. సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న నేరాలు అదేవిధంగా మహిళలపై జరుగుతున్న అగైత్యాలు అలాగే సైబర్ నేరాలు పై అప్రమత్తం గా ఉండాలని సూచించారు.అలాగే మాదకద్రవ్యల వాడకం చట్ట రీత్యా నేరం కనుక దానిపై అవుహాగన కల్పించాలని తెలిపారు.సైబర్ నేరాలు పై చాలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా బాల్యవివాహాలను నిర్మూలించాలని అలాగే బాలివివాహలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా శక్తి యాప్ మరియు హెల్ప్ లైన్ నెంబర్ లపై అవహాగణ కల్పించారు.ఈ కార్యక్రమంలో చింతూరు ఎస్సై సంతోష్ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ లతాశ్రీ, ఐసిడిఎస్ సిడిపిఓ జయలక్ష్మి, మండలంలోని మహిళా పోలీసులు, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర -- స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.ఎమ్మెల్యే బొండా ఉమా




విజయవాడ, జూలై 18 (నేటి శుభోదయ):- 64 వ డివిజన్ లోని బి.వి సుబ్బారెడ్డి హై స్కూల్ లో శనివారం నిర్వహించిన "స్వచ్ఛాంధ్ర -- స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు పాల్గొని విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు పరిశుభ్రమైన పరిసరాలు అత్యంత అవసరమన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నివాస ప్రాంతాల పరిశుభ్రత కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తూ, విజయవాడ నగర పాలక సంస్థ ద్వారా అవసరమైన అన్ని వనరులు, డంపర్ బిన్లు, వాహనాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు.పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు ప్రతిరోజూ తెల్లవారుజాము నుంచే ప్రజల ఆరోగ్యం కోసం ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నారని, వారి సేవలు అభినందనీయమని, వర్షాకాలంలో దోమల వ్యాప్తి, లార్వా పెరుగుదలను అరికట్టేందుకు ప్రజలు తమ ఇళ్లలో, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఉమా సూచించారు.చెత్తను శాస్త్రీయంగా నిర్వహించి, వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తూ సంపద సృష్టించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, పరిశుభ్రత సాధనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.విజయవాడ నగర పాలక సంస్థ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులు అందుకోవడం వెనుక కార్పొరేషన్ కమిషనర్, అధికారులు, సిబ్బంది, ప్రజల సమిష్టి కృషి ఉందన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులు, కార్పొరేషన్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఆర్పీలు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శ్రీమతి శకుంతల, సర్కిల్ 2 జోనల్ కమిషనర్ ప్రభుదాస్, జఖా జగదీశ్వరి, ాజు అహ్మద్, మెడికల్ ఆఫీసర్ హర్షిత, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సురవరపు నాగరాజు, పార్లమెంట్ కార్యదర్శి పలగాని భాగ్యలక్ష్మి డివిజన్ అధ్యక్షులు కాకొల్లు రవి కుమార్, స్కూల్ ప్రిన్సిపల్ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో ప్రతి నెలా 26 మందికి 4,000 చొప్పున పెన్షన్లు అందజేస్తూ ఆపన్నులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, జూలై 18 (నేటి శుభోదయ):- ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సేవే పరమావధిగా ముందుకు సాగుతున్న ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రతి నెలా తన సొంత నిధులతో వితంతువులు, వికలాంగులు, వృద్ధులకు 4,000 చొప్పున పెన్షన్లు అందజేస్తూ మానవతా దృక్పథాన్ని చాటుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు వ్యక్తిగతంగా కూడా అవసరమైన వారికి ఆర్థిక చేయూత అందిస్తూ ఎన్నో కుటుంబాలకు భరోసాగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా శనివారం 57వ డివిజన్‌కు చెందిన బాయన అచ్చాయమ్మ కు వికలాంగ పెన్షన్, 23వ డివిజన్‌కు చెందిన రెడ్డి నాగేశ్వరరావు కు వృద్ధాప్య పెన్షన్, 25వ డివిజన్‌కు చెందిన ఎన్నికల సీతామహాలక్ష్మి కు వృద్ధాప్య పెన్షన్, 60వ డివిజన్ వాంబే కాలనీకి చెందిన ాఖ.బషీరా కు వితంతు పెన్షన్, 61వ డివిజన్ కు మోర్ల దుర్గారావు కు వికలాంగ పెన్షన్ నగదును ఎమ్మెల్యే బొండా ఉమా అందజేశారు, ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమలాంటి నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్న ఆయన సేవాభావాన్ని కొనియాడారు.ఈ సందర్భంగా ఉమా గారు మాట్లాడుతూ ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా ప్రతి రోజూ ప్రజాసేవలో ఉండటం తన బాధ్యత అని అన్నారు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులందరికీ చేరేలా కృషి చేయడంతో పాటు, ప్రభుత్వ పథకాల పరిధిలోకి రాని లేదా అత్యవసర ఆర్థిక సహాయం అవసరమైన కుటుంబాలకు తన వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు.పేదరికం కారణంగా ఎవరూ ఇబ్బందులు పడకూడదనే సంకల్పంతో ప్రతి నెలా తన సొంత నిధులతో వితంతువులు, వికలాంగులు, వృద్ధులకు 4,000 చొప్పున పెన్షన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆశీర్వాదమే తనకు అతిపెద్ద బలం అని, సెంట్రల్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని ఉమా పేర్కొన్నారు.అలాగే నియోజకవర్గంలో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, సంక్షేమ పథకాల అమలు వంటి ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా తన కార్యాలయ తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఖమ్మం మమతా మెడికల్ కాలేజీ లో స్తంభాద్రి ఐకాన్ 2026 ప్రారంభించిన మాజీ మంత్రి పువ్వాడ




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ స్టేట్ 11వ ఆఫ్థాంల్మాలజికల్ కాన్ఫరెన్స్ జ్యోతి ప్రజవలన చేసి వర్క్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ సర్వేంద్రియానామ్ నయనం ప్రధానం అన్ని దానాల కన్నా నేత్రదానం మిన్న దేశం లో అనేక హాస్పిటల్స్ ఉన్న ఈ సమస్య తో ఎంతో మది బాధపడుతున్న మన ఖమ్మం లో కాన్ఫరెన్స్ పెట్టటం సంతోషంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా మాజీ ఐఏఎస్ అధికారి జయ ప్రకాష్ నారాయణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మమత మెడికల్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ పువ్వాడ నరేన్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ కృష్ణ, డాక్టర్ కెబి నందకిషోర్, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీను, మోహన్రావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ మోటార్ ట్రాన్స్పోర్ట్ అండ్ ఆటో డ్రైవర్స్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా రావుల శ్రీనివాస్, పేరబోయిన మోహన్రావు లు -ఎన్నికయ్యారు. మేకల భిక్షమయ్య ఫంక్షన్ హాల్లో జరిగిన జిల్లా మహాసభలో 13 మంది ఆఫీస్ బేరర??స్సు 51 మందితో నూతన కౌన్సిల్ను ఎన్నుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి 500 మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరయ్యారు. యూనియన్ గౌరవాధ్యక్షులుగా పగడాల మల్లేష్ ఎన్నికయ్యారు.ఈ -సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన శ్రీనివాస్, మోహన్రావు లు మాట్లాడుతూ ఆటో కార్మికులను పూర్తిగా ప్రభుత్వం విస్మరించిందన్నారు. మోటార్ వర్కర్స్ కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు ఇందిరమ్మ భరోసా క్రింద ఏడాదికి రూ.15వేలు జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ఆటో కార్మికుల సంక్షేమం కోసం బహుముఖ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు శ్రీనివాస్, మోహన్రావు తెలిపారు.

# రక్తసంబంధం కంటే వృత్తి బంధం గొప్పది

### జమ్మికుంట్ల మెకానిక్ కుటుంబానికి

### అండగా ఖమ్మం జిల్లా టు వీలర్ మెకానిక్ యూనియన్







ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా జమ్మికుంట్ల పట్టణం కు చెందిన టు వీలర్ మెకానిక్ గత 25 సంవత్సరాలుగా మెకానిక్ వృత్తి లో కొనసాగుతూ గత నెలలో బజాజ్ షోరూం హెడ్ మెకానిక్ పనిచేస్తున్నటువంటి ఉడత సునీల్ షాపులో పనిచేస్తుండగా హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు. అతని భార్య మంజుల, అతి చిన్న వయసు గల ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలుగు రాష్ట్రాల్లో ఉన్న మెకానిక్ సోదరులందరూ కలిసి సునీల్ కుటుంబాన్ని ఆదుకోవాలని అంటూ తెలంగాణ రాష్ట్ర ఆల్ టు వీలర్ మెకానిక్ యూనియన్ కోశాధికారి జయ ప్రకాష్ మెకానిక్ లందరికీ పిలుపునిచ్చారు. సునీల్ కు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని, ఖమ్మం జిల్లా మెకానిక్ సోదరులు లందరూ ఒక తాటి మీదికి వచ్చి ఆ కుటుంబానికి మనమంతా అండగా ఉండాలని ఖమ్మం జిల్లా టు వీలర్ మెకానిక్ సోదరులందరూ కలిసి జమ్మికుంట్ల కు చెందిన సునీల్ కుటుంబానికి 47 వేల రూపాయలు ఆర్థిక సాయం ఖమ్మం జిల్లా నుంచి అందించబడింది. ముగ్గురు ఆడపిల్లలు ఉన్న కుటుంబానికి ఖమ్మం జిల్లా మెకానిక్ సోదరులందరూ మంచి హృదయంతో స్పందించినందుకు సునీల్ కుటుంబం, జయప్రకాష్ ఖమ్మం జిల్లా టూ వీలర్ మెకానిక్ లందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా ఖమ్మం పట్టణ అధ్యక్షులు వంగాల కొండలరావు, తెలుగు రాష్ట్రాల్లో ఏ మెకానిక్ ఆపదొచ్చినా ఖమ్మం జిల్లా నుంచి సహాయ సహకారాలు అందించబడుతున్నాయి అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి అధ్యక్షులు వహీద్, కృష్ణారెడ్డి తల్లాడ అధ్యక్షులు కోదూరు నరసింహారావు, గరిడేపల్లి రాము, వైరా అధ్యక్షులు కౌసర్ నాగేశ్వరరావు, సతీష్ కొనిజర్ల అధ్యక్షులు పందిళ్ళ కృష్ణ, నేలకొండపల్లి అధ్యక్షులు ఎండి జాంగిర్,మధిర అధ్యక్షులు ఉప్పాల సాంబిరెడ్డి, గొల్లపల్లి శ్రీనివాసరావు బోనకల్ మెకానిక్ నాగేంద్రబాబు కూసుమంచి ఉపేందర్, ఖమ్మం జిల్లా టూవీలర్ మెకానిక్ ల ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అండగా ఉండటం జరిగింది. గంజాయి రవాణా మార్గాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి..!!

## తెలంగాణ ఆటో వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి అనుబంధశీ) ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షుడిగా పగడాల.మల్లేష్ ఎన్నిక

- జిల్లా ఉపాధ్యక్షుడిగా బుడిగ వెంకట్రావు(సాంబ)ఎన్నిక
- ఖమ్మం యం.బి గార్డెన్ లో జరిగిన జిల్లా మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నిక
- ఆటో, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి.- జిల్లా గౌరవ అధ్యక్షులు పగడాల మల్లేష్ పిలుపు





ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ఆటో, ప్రైవేట్ మోటర్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్, డ్రైవర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షుడిగా పగడాల మల్లేష్,జిల్లా ఉపాధ్యక్షుడిగా బుడిగ వెంకట్రావు(సాంబ)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.స్థానిక ఖమ్మం యం.బి గార్డెన్ లో జరిగిన జిల్లా మహాసభలో వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పగడాల.మల్లేష్ మాట్లాడుతూ ఆటో వర్కర్స్, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ కార్మికులను ప్రభుత్వాలు కనీస భద్రత కల్పించడం లేదని,భవిష్యత్ లో సమస్యల పరిష్కారానికై సమరశీల పోరాటాలను నిర్వహిస్తాం అన్ని ఆయన పిలుపునిచ్చారు.

## విశాఖ బీచ్‌లో మద్యం విక్రయాలను ప్రోత్సహించే విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి..!!

- బిఎస్ కృష్ణ (ఆల్ఫా కృష్ణ)
- జిల్లా పార్టీ అధికార ప్రతినిధి బీఎస్ కృష్ణ (ఆల్ఫా కృష్ణ) మాట్లాడుతూ:



( నేటి శుభోదయ జులై : 19 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విశాఖపట్నం జిల్లాకు సంబంధించిన కొన్ని అత్యంత కీలకమైన అంశాలను ప్రజల దృష్టికి తీసుకురావడానికే ఈ పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నాన్ని గోవా తరహాలో అభివృద్ధి చేస్తామని పదేపదే ప్రకటించారు. అయితే అభివృద్ధి పేరుతో విశాఖ బీచ్‌లను మద్యం విక్రయాల కేంద్రాలుగా మార్చే ప్రయత్నాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. కుటుంబాలతో కలిసి ప్రశాంతంగా గడపడానికి వచ్చే బీచ్‌లలో మద్యం విక్రయాలకు అనుమతులు ఇవ్వడం అభివృద్ధి కాదు, అది విశాఖ సంస్కృతికి విరుద్ధమైన నిర్ణయం. విశాఖ ప్రజలకు కావాల్సింది పర్యాటక అభివృద్ధి... మద్యం సంస్కృతి కాదు. సంపద సృష్టి పేరుతో బీచ్‌లను బార్‌లుగా మార్చడం ప్రజల ఆకాంక్షలను అవమానపరచడమే. గోవా మోడల్ పేరుతో మద్యం సంస్కృతిని రుద్దాలని చూస్తే ప్రజలు ఎన్నటికీ అంగీకరించరు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకుని ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ప్రత్యర్థుల విషయంలో స్పష్టమైన ద్వంద్వ వైఖరి అవలంబిస్తోంది. ఒక ఘటన జరిగితే దానిని రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించడం, మరో ఘటనలో బాధిత కుటుంబాలనే వేధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. చట్టం అందరికీ ఒకే విధంగా ఉండాలి. అధికారంలో ఉన్నవారికి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయం అనే ధోరణిని ప్రజలు గమనిస్తున్నారు. హోంమంత్రి బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తిగా రాజకీయ ఆరోపణలకు కాకుండా వాస్తవాలు, ఆధారాల ఆధారంగా మాత్రమే మాట్లాడాలి. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నవారు చేసే ప్రతి వ్యాఖ్య ప్రజల్లో విశ్వాసాన్ని పెంచేదిగా ఉండాలి కానీ వివాదాలను రెచ్చగొట్టేదిగా ఉండకూడదు. ఇటీవల అధికార పార్టీకి చెందిన కొంతమంది ప్రజాప్రతినిధులు చేసిన వ్యాఖ్యలు రాజకీయ హుందాతనాన్ని దిగజార్చే విధంగా ఉన్నాయి. ప్రజాస్వామ్యంలో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరు. అందువల్ల వ్యక్తిగత దూషణలు, అహంకారపూరిత వ్యాఖ్యలు మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని మేము సూచిస్తున్నాం. ప్రభుత్వం గుర్తుంచుకోవాల్సిన విషయం ఒక్కటే... అధికారాలు శాశ్వతం కావు, ప్రజల తీర్పే శాశ్వతం. రాబోయే ఎన్నికల్లో ప్రజలే తుది తీర్పు ఇస్తారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకునే ప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారు. విశాఖ బీచ్‌లలో మద్యం విక్రయాలను వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ ప్రేమికులు, మహిళా సంఘాలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఉద్యమాలను ప్రభుత్వం తేలికగా తీసుకోకూడదు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని విశాఖ బీచ్‌ల పవిత్రతను, కుటుంబ వాతావరణాన్ని కాపాడాలి. ప్రజల పక్షాన పోరాటం చేయడం మా బాధ్యత. విశాఖ ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. ప్రజా సమస్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతూనే ఉంటుంది.

## యస్.బి.ఐ.టి. లో ఘనంగా రాష్ట్రస్థాయి చెస్ పోటీలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడుతున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీలు రెండవ రోజుకూడా దిగ్విజయంగా కొనసాగాయి. ఈ పోటీలను యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ, సర్వజ్ఞ అండ్ రెజోనెన్స్ ఛైర్మన్ నాగేంద్ర కుమార్, టోర్నమెంట్ ఆర్గనైజర్ టి. వీరయ్య కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ చెస్ వంటి మేధో క్రీడలు విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యం, సహనం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ టోర్నమెంట్ నందు ప్రతి ఆటగాళ్ళకి రేటింగ్ అందిస్తూ విజేతలుగా నిలిచిన నలుగురు ఆటగాళ్ళకు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ పోటీల ముగింపు వేడుక ఆదివారం నిర్వహించి విజేతలను ప్రకటిస్తామని నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజ్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

### : రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి- రైతులు వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నీటి వినియోగం తక్కువగా ఉండే పంటలను సాగు చేయాలి - నేలకొండపల్లి మండలంలో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి



మ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల్లో ప్రజా సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం పాలేరు నియోజకవర్గ పరిధిలోని నేలకొండపల్లి మండలంలో మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. రూ. 177.20 లక్షల అంచనా వ్యయంతో కోనాయిగూడెం నుండి నాచేపల్లి వయా ఆరెగూడెం, గువ్వలగూడెం, ముజ్జుగూడెం, అనాసాగరం వరకు గల బి.టి రోడ్డులో వంతెన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం సదాశివపురం లో రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యలయం భవనం ను, అంతకుముందు కోరట్లగూడెం గ్రామంలో రూ.16 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లలను మంత్రి ప్రారంభించారు. అలాగే వివిధ రకాల వైద్య చికిత్సలు చేయించుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అనేక రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, మౌళిక వసతుల అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మరికొన్ని వివిధ దశల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రతి రహదారిని దశలవారీగా సిమెంట్ రోడ్డుగా మార్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం, విద్య అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అర్హులైన పేదలకు ఇప్పటికే వైద్య సహాయం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లలో చేసిన ఖర్చుతో సమానంగా రెండున్నర సంవత్సరాల్లోనే వైద్య సహాయాన్ని ప్రజలకు అందించడం ప్రభుత్వ సంక్షేమ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రైతులు, మహిళలు, నిరుద్యోగ యువతకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. పేద కుటుంబాలు కూడా పెద్దవారు తినే నాణ్యమైన సన్నబియ్యాన్ని పొందేలా రేషన్ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. గతంలో రేషన్ కార్డులు పొందలేకపోయిన అర్హులైన కుటుంబాలకు ఇప్పుడు కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని తెలిపారు.రైతులకు ప్రతి ఎకరాకు రూ.6 వేల చొప్పున రైతు భరోసా నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన పేదలకు విడతల వారీగా ఎలాంటి మధ్యవర్తులు, అవినీతి లేకుండా నేరుగా బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని చెప్పారు. మొదటి విడత అనంతరం రెండో, మూడో, నాలుగో విడతల నిధులు కూడా దశలవారీగా విడుదల చేసి ప్రతి అర్హత పేద కుటుంబానికి ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. వర్షపాతం తక్కువగా ఉండే అవకాశాలున్నందున నీటి అవసరం ఎక్కువగా ఉండే పంటల సాగుపై పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతుల భూమికి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నీటి వినియోగం తక్కువగా ఉండే ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.కేవలం బోరు నీటిపై ఆధారపడి మొత్తం విస్తీర్ణంలో సాగు చేపట్టడం ప్రమాదకరమని, తొందరపడి నిర్ణయాలు తీసుకుంటే మధ్యలో నీటి కొరత ఏర్పడి పంటలు నష్టపోయే అవకాశం ఉందని సూచించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి నాగార్జునసాగర్‌లో నీటి లభ్యత పెరిగితే సాగునీటి సరఫరాకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, రైతులు ధైర్యంగా ఉండాలని మంత్రి భరోసా ఇచ్చారు.రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను నివారించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం. ఆరోగ్యంగా ఉందాం

### చెత్త నుంచి సంపద సృష్టించేలా చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు. ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, జూలై 18 (నేటి శుభోదయ):-మన ఇంటితో పాటుగా గృహ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉందామని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రజలకు సూచించారు.శనివారం ఉదయం తూర్పులోని 3వ డివిజన్ లో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిశుభ్రత అనేది ప్రభుత్వ కార్యక్రమమే కాకుండా ప్రజలు కూడా శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరరూ తమ ఇల్లు శుభ్రంగా ఉంచేందుకు చూస్తున్నారే కానీ తమ ఇంటి పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆలోచన రాకపోవడం సోచనీయమన్నారు. ఇంటి పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యం సొంతం అవుతుందని చెప్పారు. ఇంటి పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రతినెలా మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని గద్దె తెలిపారు. ఇంటి పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే దోమలు వ్యాప్తి చెంది ఇంటిలోకి వస్తాయని చెప్పారు. తడి, పొడి చెత్తను వేరుగా చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. ప్లాస్టిక్ వల్ల అనేక రకాల సమస్యలు వస్తున్నాయని అందువల్ల ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలని చెప్పారు. వేడి ఆహార పదార్థాలను ప్లాస్టిక్ సంచుల్లో ప్యాకింగ్ చేయడం వల్ల ప్లాస్టిక్ కరిగి ఆహారం లోకి చేరి, తద్వారా మన శరీరంలోకి ప్రవేశించి క్యాన్సర్లకు కారణం అవుతున్నాయని వివరించారు. వ్యవసాయ రంగంలో కూడా క్రిమిసంహారక మందులను అధికంగా వినియోగించడం వల్ల వల్ల అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని, గతంలో ఇంటిలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాల్ని వ్యవసాయ రంగంలో క్రిమిసంహారక మందులుగా ఉపయోగించే వారని చెప్పారు. అందువల్ల సాధ్యమైనంతవరకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుద్ధంగా ఉంచుకొని ఆరోగ్య వంతులుగా కావాలని ఎమ్మెల్యే గద్దె చెప్పారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధానాలపై ఇలాంటి సమావేశాల్లో అధికారులు వారికి తెలియజేస్తారని, అందువల్ల ప్రజలు కూడా ఇలాంటి సమావేశాలకు వచ్చి అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు.కార్పొరేషన్ జోనల్ కమిషనర్ షమీ మాట్లాడుతూ బల్క్ వేస్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్ అనే కొత్త వ్యవస్థను అమలు చేస్తున్నామని, ఈ వ్యవస్థ ద్వారా వ్యాపార సంస్థలు, పాఠశాలలు తమ దగ్గర ఉత్పత్తి అయ్యే చెత్తను వారే రీసైకిలింగ్ చేయాలని లేని పక్షంలో కార్పొరేషన్ కు ఫీజు చెల్లించి అనుమతి పొందాలన్నారు. ప్రస్తుతం ఇళ్ల దగ్గర నుంచి సేకరిస్తున్న తడి-పొడి చెత్త, హానికర వ్యర్థాలతో పాటుగా నూతనంగా ఇ-వ్యర్థాలను (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు) కూడా బ్లాక్ కలర్ ప్లాస్టిక్ డబ్బాలో ఉంచి పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలన్నారు. ప్రజలు ఈ విధంగా వేరుచేసి పారిశుధ్య సిబ్బందికి వ్యర్థాలను అందజేసి నగరాన్ని శుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గద్దె రమేష్, తాడి బాబురావు, ముమ్మనేని ప్రసాద్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, యలమంచిలి యలమందరావు, గుళ్లపల్లి నారాయణరావు, మురళీ కృష్ణ, బండి సాయి కోమలి, గుళ్లపల్లి శంకర్, రాగాని సాయి, గుంజి ఏసుబాబు, గల్లా రవి.కార్పొరేషన్ ఇ.ఇ. రామారావు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా మార్గాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి..!!

### మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- ఎన్ కార్డు సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్



( నేటి శుభోదయ జులై : 19 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) విశాఖ జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. గంజాయి రవాణా మార్గాలపై నిఘాను పెంచడంతో పాటు, విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు బానిసలు కాకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ (నకార్డ్ ) కమిటీ సమావేశంలో మాదకద్రవ్యాల నియంత్రణ చర్యలను ఆయన సమీక్షించారు.ఒడిశా నుంచి విజయనగరం సరిహద్దుల మీదుగా జిల్లాలోకి గంజాయి తరలించే మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, రైల్వే స్టేషన్లు, బస్‌స్టేషన్లు, చెక్‌పోస్టులు, ఇతర రవాణా మార్గాల్లో పోలీసు, జీఆర్పీ, ఆర్పీఎఫ్, ఆర్టీసీ శాఖలు సమన్వయంతో సంయుక్త తనిఖీలు నిర్వహించాలని సూచించారు. డ్రోన్లు, సీసీ కెమెరాలు, నైట్ విజన్ పరికరాలు, స్నిఫర్ డాగ్స్ వినియోగాన్ని పెంచాలని తెలిపారు. సముద్ర మార్గం ద్వారా సింథటిక్ డ్రగ్స్, కొకైన్ వంటి మాదకద్రవ్యాలు జిల్లాలోకి రాకుండా విశాఖపట్నం పోర్టు, గంగవరం పోర్టు పరిధిలో కస్టమ్స్, కోస్ట్‌గార్డ్, పోర్టు, పోలీసు శాఖలు సమన్వయంతో ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఆదేశించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేసుకుంటూ డ్రగ్స్ అక్రమ రవాణా వెనుక ఉన్న లింకేజీలను గుర్తించి కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు.మాదకద్రవ్యాలకు బానిసైన వారిని డీ-అడిక్షన్, కౌన్సెలింగ్, రీహాబిలిటేషన్ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కేజీహెచ్, గ్రీన్స్ వ్యాలీ తదితర కేంద్రాల్లో అందుతున్న సేవలను అవసరమైన వారికి అందేలా చూడాలన్నారు. విద్యార్థులు, యువతలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు నిర్వహించాలన్నారు. మద్యం దుకాణాల సమీపంలో బహిరంగంగా మద్యం సేవించకుండా నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, ఉల్లంఘనలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసు, ఎన్‌సీబీ, కోస్ట్‌గార్డ్, కస్టమ్స్, పోర్టు, రైల్వే, ఆర్టీసీ, వైద్యారోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

### పటిష్ట చర్యలు చేపడుతున్నాం పోలీస్ కమిషనర్

పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ 2026 జూన్ వరకు 117 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేసి 223 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. 617.29 కిలోల గంజాయి, 10.83 గ్రాముల ఎండీఎంఏ, 3.2 లీటర్ల హాషిష్ ఆయిల్, మూడు ఎల్ఎస్‌డీ బ్లాట్లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. తరచూ మాదకద్రవ్యాల నేరాలకు పాల్పడుతున్న వారిపై 837 డ్రగ్ ఆఫెండర్ షీట్లు తెరిచినట్లు చెప్పారు. డ్రగ్ ట్రాఫికర్ల ఆర్థిక లావాదేవీలు, ఆస్తులపై 26 కేసుల్లో ఆర్థిక దర్యాప్తు కొనసాగుతోందన్నారు. 'ఆపరేషన్ వజ్ర ప్రహర్'లో భాగంగా డ్రగ్స్ హాట్‌స్పాట్లలో ప్రత్యేక తనిఖీలు, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరంలో డ్రోన్లతో నిఘా కొనసాగుతోందని, సీసీ కెమెరాలు, స్నిఫర్ డాగ్స్ వినియోగాన్ని మరింత విస్తరిస్తున్నట్లు చెప్పారు.ఈ సమావేశంలో డీసీపీలు మేరీ ప్రశాంతి, మణికంఠ, ఈగల్ అదనపు ఎస్పీ చుక్కా శ్రీనివాస్, సీఐ కళ్యాణి, ఇతర పోలీసు అధికారులు, నార్కోటిక్స్, కోస్ట్‌గార్డ్, కస్టమ్స్, విశాఖపట్నం పోర్టు, గంగవరం పోర్టు, ఆర్టీసీ, కేజీహెచ్, వైద్య శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం

మధిర, నేటి శుభోదయ :మధిర పట్టణంలోని వర్తక సంగం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అన్నదానం కార్యక్రమంలో భాగంగా అన్నదానం నిర్వహించారు. అన్నదాతలు స్వర్గీయ దంపతులు కాలం రాములు, భద్రమ్మ జ్ఞాపకార్థం ,స్వర్గీయ దంపతులు చెరుకుమల్లి అయ్యవార్ల లక్ష్మీ జ్ఞాపకార్థం వారి అల్లుడు కుమార్తె కిలారు కృష్ణ ప్రసాద్ విజయ, స్వర్గీయ దంపతులు వెచ్చా బసవేశ్వరరావు సులోచన జ్ఞాపకార్థం వారి సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ,కపిలవాయి జగన్మోహన్రావు,వెచ్చ శ్రీనివాసరావు, తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# పేలనున్న సూపర్‌నోవా!

## అంతరిక్షంలో త్వరలో తారా విస్ఫోటం

## కీలక విషయాలు తెలియొచ్చు: సైంటిస్టులు



అంతరిక్ష వీధిలో మరో తారకు ఆయువు మూడింది. అంతర్ధానానికి అతి సమీపానికి చేరింది. ఆ నక్షత్రం పేరు బెటెల్‌గేస్. ఓరియన్ నక్షత్రమండలంలో అత్యంత ప్రకాశవంతమైన తార ఇదే. బెటెల్‌గెస్ ఓ రెడ్ సూపర్‌జెయింట్ స్టార్. అంటే ఆయుఃప్రమాణం దాదాపుగా ముగింపుకు వచి?చన నక్షత్రమన్నమాట. అయితే కొన్ని దశాబ్దాలుగా అంతరిక్ష శాస్త్రవేత్తలను ఆకర్షిస్తోంది. ఎందుకంటే అంత పెద్ద నక్షత్రమై ఉండి కూడా ఇది చూసేందుకు ఓ తోకచుక్క మాదిరిగా కనిపిస్తూ ఉంటుంది. దాని ఒక కొస నుంచి తోక మాదిరిగా వాయుసమూహం సుదూరాల దాకా విస్తరించి ఉండటమే ఇందుకు కారణం. బహుశా ఇప్పటికే ఉనికిని కోల్పోయిన మరో నక్షత్రం తాలూకు శక్తిని కూడా బెటెల్‌గెస్ అందిపుచ్చుకుందని సైంటిస్టులు అంచనా వేస్తున్నారు. భారీ తారలు తమ చుట్టూ ఉన్న సంక్లిష్ట వ్యవస్థలతో ఎలా ప్రతిక్రియ జరుపుతాయో తెలుసుకునేందుకు బెటెల్‌గెస్ ఉదంతం బాగా ఉపయోగపడుతోందని వారంటున్నారు. ఈ నక్షత్రం సూపర్‌నోవాగా మారి అతి త్వరలో పేలిపోనుందని హబుల్ టెలిస్కోప్ తాజాగా ధ్రువీకరించింది. అది ఎప్పుడు జరగొచ్చన్నది వీలైనంత కచి?చతంగా అంచనా వేసేందుకు సైంటిస్టులు ప్రయతి?నస్తున్నారు.

ఏమిటా తోక?: బెటెల్‌గెస్ తాలూకు 'తోక'ఇప్పుడు శాస్త్రవేత్తల నడుమ హాట్ టాపిక్‌గా మారింది. నక్షత్రం నుంచి అది అస్తవ్యస్తంగా సుదూరాల దాకా పొడుచుకుని వచి?చనట్టుగా కనిపిస్తోంది. హబుల్ టెలిస్కోప్ తాలూకు అతి శక్తిమంతమైన పరారుణ ఇమేజింగ్ సాయంతో ఈ తోక ఆనుపానులను సైంటిస్టులు తాజాగా అతి స్పష్టంగా కనిపెట్టారు. ఈ తోక ప్రాంతం మరో నక్షత్రం ప్రభావానికి, దాని గురుత్వాకర్షణ శక్తికి లోనవుతోందని, అందుకే అస్తవ్యస్తంగా వంపులు తిరుగుతున్నట్టుగా కనిపిస్తోందని వివరించారు. "ఆ తార స్పష్టంగా హబుల్ కంటికి చిక్కకపోయినా దాని ప్రభావం మాత్రం సుస్పష్టం. ఎందుకంటె బెటెల్‌గెస్ నుంచి బయటికి వెరజిమ్ముతున్న ప్రతి పదార్థమూ బయటి శక్తి ద్వారా ఒకరకమైన బలమైన లాగుడుకు లోనవుతోంది. త్రికెవిచిత్రమైన ఆకారాలు దాలుస్తోంది"అని వారు చెప్పుకొచ్చారు.

ఎందుకంత ప్రాధాన్యం?: బెటెల్‌గెస్ తోక తాలుకు స్వరూప స్వభావాలను సరిగా అర్థం చేసుకోవడం చాలా కీలకంగా మారనుంది. ఇప్పటిదాకా మిస్టరీగానే ఉన్న ఆస్ట్రోఫిజిక్స్ తాలూకు పలు చిక్కుముడులను విప్పడంలో ఇది ఎంతగానో దోహదపడవచ్చన్నది సైంటిస్టుల ఆశాభావం. అంతేగాక ఇలాంటి భారీ నక్షత్రాలు సూపర్‌నోవాగా మారి పేలినప్పుడు వాటినుంచి బయటికి విరజిమ్మే మూలకాలు, పదార్థాలు అంతరిక్షన్ని మరింత సుసంపన్న చేస్తాయని చెబుతున్నారు. నిజానికి బెటెల్‌గెస్ ప్రవర్తన, దాని తీరుతెన్నులు ఇటీవలి కాలం దాకా సైంటిస్టులను బాగా తికమక పరిచాయి. ముఖ్యంగా 2019ఉ20 నడుమ అది ఉన్నట్టుండి పూర్తిగా కాంతివిహీనంగా మారిపోయి అందరినీ ఆశ్చర్యపరిచింది! "అందుకే ఈ భారీ నక్షత్రం గురించి తెలుసుకుంటున్న కొద్దీ మరిన్ని కొత్త విషయాలు పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఇది నిజంగా గొప్ప విషయం"అని సైంటిస్టులు చెబుతున్నారు.

# లోయర్ బ్యాక్ పెయిన్ అసలు ఎందుకు వస్తుంది.. దీని వెనుక కారణాలేమిటి..?



చాలా మంది జీవితంలో ఏదో ఒక సమయంలో దిగువ నడుము నొప్పి (లోయర్ బ్యాక్ పెయిన్) అనుభవిస్తారు. కొందరిలో ఇది తాత్కాలికంగా ఉండగా, మరికొందరిలో దీర్ఘకాలిక సమస్యగా మారుతుంది. సాధారణంగా కండరాల ఒత్తిడి వల్ల ఈ నొప్పి వస్తుంది అనుకుంటారు. అయితే అసలు కారణం చాలా సందర్భాల్లో లోతుగా ఉంటుంది. కారణాన్ని సరిగ్గా గుర్తిస్తే చికిత్స సులభతరం అవుతుంది. దిగువ నడుము నొప్పికి ప్రధాన కారణాలలో ఒకటి డిస్క్ సమస్యలు. వెన్నెముకలోని వెర్టిబ్రాల మధ్య ఉన్న డిస్కులు షాక్ అబ్జార్బర్లలా పనిచేస్తాయి. కానీ ఇవి బల్జ్ కావడం, హెర్నియేట్ అవడం లేదా క్రమంగా దెబ్బతినడం వల్ల తీవ్రమైన నొప్పి వస్తుంది. హెర్నియేటెడ్ డిస్క్ ఉన్నప్పుడు నాడులపై ఒత్తిడి పెరిగి కాళ్లకు వెళ్ళే నొప్పి (సైయాటికా) వస్తుంది. డిజెనరేటివ్ డిస్క్ డిసీజ్‌లో డిస్కులు పలుచగా మారి దీర్ఘకాలిక నొప్పికి దారితీస్తాయి.

### ఆస్టియోపోరోసిస్ ఉంటే..

మరొక ముఖ్య కారణం స్పైనల్ ఫ్రాక్చర్స్. వెన్నెముకలో చిన్న పగుళ్లు ఏర్పడితే తీవ్రమైన నొప్పి కలుగుతుంది. ఆస్టియోపొరోసిస్ ఉన్నవారిలో ఎముకలు బలహీనపడటం వల్ల చిన్న పనులతోనే ఫ్రాక్చర్స్ వచ్చే ప్రమాదం ఉంటుంది. అలాగే ప్రమాదాలు లేదా పడిపోవడం వల్ల కూడా అకస్మాత్తుగా నొప్పి వస్తుంది. యువ క్రీడాకారుల్లో స్పాండిలోలైసిస్ అనే స్ట్రెస్ ఫ్రాక్చర్ కనిపిస్తుంది. వెన్నెముక నిర్మాణంలో మార్పులు కూడా నడుము నొప్పికి కారణం అవుతాయి. స్పైనల్ స్టెనోసిస్‌లో స్పైన్ కాలువ సన్నగా మారి నాడులపై ఒత్తిడి పెరుగుతుంది. స్పాండిలోలిస్తేసిస్‌లో వెర్టిబ్రాలు ముందుకు జరగడం వల్ల నొప్పి వస్తుంది. అలాగే స్కోలియోసిస్ వల్ల వెన్నెముక వంగి అసమాన నొప్పి కలుగుతుంది. ఇవి ఎక్కువగా తప్పుగా కూర్చునే అలవాట్లు, అధిక బరువు వల్ల మరింత పెరుగుతాయి.

### ఆర్థరైటిస్ ఉన్నవారిలో..

ఆర్థరైటిస్ కూడా ఒక ముఖ్య కారణం. ఆస్టియోఆర్థరైటిస్ వల్ల కార్టిలేజ్ దెబ్బతిని కఠినత్వం, నొప్పి పెరుగుతాయి. అంకిలోసింగ్ స్పాండిలైటిస్ అనే అరుదైన వ్యాధి యువకుల్లో మొదలై వెన్నెముక కఠినంగా మారే ప్రమాదం ఉంటుంది. అలాగే ఇన్‌ఫెక్షన్లు, ట్యూమర్లు కూడా నడుము నొప్పికి కారణమవుతాయి. ఆస్టియోమైలిటిస్ లేదా డిస్క్ ఇన్‌ఫెక్షన్లు ఎముకలను దెబ్బతీస్తాయి. అలాగే క్యాన్సర్ సంబంధిత ట్యూమర్లు వెన్నెముకపై ఒత్తిడి పెంచి రాత్రి సమయంలో ఎక్కువ నొప్పి కలిగిస్తాయి. ఇవి అత్యవసర వైద్య పరీక్షలు అవసరం చేసే పరిస్థితులు. అంతేకాకుండా కిడ్నీ స్టోన్స్ కూడా దిగువ నడుము నొప్పికి కారణం అవుతాయి. కిడ్నీ స్టోన్స్ ఉన్నప్పుడు నొప్పి నడుము నుండి పొత్తికడుపు లేదా తొడల వరకు వ్యాపిస్తుంది. దీనికి తోడు వాంతులు, మూత్రంలో రక్తం వంటి లక్షణాలు కనిపిస్తాయి. చాలా అరుదుగా కానీ ప్రమాదకరమైన కారణం అబ్డామినల్ అవోర్టిక్ అన్యూరిజం. ఇది పొత్తికడుపులోని ప్రధాన రక్తనాళం ఉబ్బిపోవడం వల్ల ఏర్పడుతుంది. ఇది పగిలితే ప్రాణాపాయం కలుగుతుంది, కాబట్టి వెంటనే చికిత్స అవసరం. దిగువ నడుము నొప్పి సాధారణ సమస్యగా కనిపించినా, దాని వెనుక అనేక కారణాలు ఉంటాయి. కాబట్టి నొప్పి ఎక్కువ రోజులు కొనసాగితే లేదా తీవ్రంగా ఉంటే, కారణాన్ని గుర్తించేందుకు వైద్యులను సంప్రదించడం అత్యవసరం.

# అదే జరిగితే అంతరిక్షంలో చెత్తంతా మాయం!




మీకు తెలుసా? భూమి చుట్టూ ఉపగ్రహాలు తిరిగే కక్ష్యలో బోలెడంత చెత్త పేరుకుపోయిందని?. పనిచేయని శాటిలైట్లు, రాకెట్ భాగాలు... నట్లు, బోల్టుల్లాంటివి 68 ఏళ్లుగా పోగుపడుతున్నాయని?. అర్జంటుగా తీసేయకపోతే.. కొత్తగా వచ్చి చేరే శాటిలైట్లకు ప్రమాదమని?. ఈ పని చేసేందుకు స్టార్టప్ కంపెనీ 'కాస్మో సర్ఫ్' అన్ని సిద్ధం చేసుకుని రెడీ అవుతోందని?.. అవునండి ఇది నిజం. 1957లో మొట్టమొదటి ఉపగ్రహం స్పుత్నిక్ ప్రయోగంతోనే అంతరిక్షంలో ఈ చెత్త సమస్య కూడా మొదలైంది. ఏళ్లు గడుస్తున్న కొద్దీ అంతకంతకూ పెరుగుతూ వచ్చింది కూడా. తాజా లెక్కల ప్రకారం.. భూమి చుట్టూ వేర్వేరు కక్ష్యల్లో ఇప్పుడు కొన్ని లక్షల సంఖ్యలో వస్తువులు పడి ఉన్నాయి. వీటిల్లో పనిచేయని ఉపగ్రహాలు మాత్రమే కాదు.. విడిభాగాలు, సౌరఫలకాలు, నట్లు, బోల్టుల్లాంటివి కూడా ఉన్నాయని అంచనా. అయితే ఏంటి? అంటున్నారా?..

సింపుల్.. ఇంకొన్ని ఏళ్లు గడిస్తే కొత్త ఉపగ్రహాలు తిరిగేందుకు స్థలం ఉండదు. ఒకవేళ ప్రయోగించినా.. ఇప్పటికే అక్కడ పోగుపడి ఉన్న వ్యర్థాల్లో ఏదో ఒకటి ఢీకొనే అవకాశాలు పెరుగుతాయి. అందుకే వీటిని అర్జంటుగా తొలగించాల్సిన అవసరం ఏర్పడింది. రెండు మూడు కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి కానీ... మా కంపెనీ 'కాస్మో సర్ఫ్' ఒక్క దెబ్బకు రెండు పిట్టలన్నట్లు ఒక్కసారి ప్రయోగిస్తే వంద ఉపగ్రహాలను లేదంటే భాగాలను తొలగించేస్తుంది అంటున్నారు చిరంజీవి ఫణీంద్ర. ఇస్రోలో పద్నాలుగేళ్ల పనిచేసి.. అంతరిక్ష వ్యర్థాలపై ఐక్యరాజ్య సమతి ఏర్పాటు చేసిన కమిటీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించారీ చిరంజీవి ఫణీంద్ర. అంతరిక్ష వ్యర్థాల తొలగింపు అవసరాన్ని.. అందులోని వ్యాపారాన్ని గుర్తించిన ఈ శాస్త్రవేత్త గత ఏడాది ఆగస్టులో 'కాస్మోసర్ఫ్'ను ఏర్పాటు చేశారు. భూమి చుట్టూ తిరుగుతున్న వ్యర్థాలను ఒడిసిపట్టుకుని.. భూ వాతావరణంలోకి పంపేసి మండిపోయేలా చేసేందుకు అద్భుతమైన టెక్నాలజీ ఒకదాన్ని అభివృద్ధి చేశారు. దేశంలోనే పేరెన్నికగన్న ఐఐటీ, ఐండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ ఇంజినీర్లు, శాస్త్రవేత్తలతో కూడిన బృందం ఇప్పటికే ఈ టెక్నాలజీ నమూనాలను తయారు చేసింది. అన్ని సవ్యంగా సాగితే అతి తొందరలోనే ఈ టెక్నాలజీ పనితీరును పరిశీలించే ప్రయోగమూ జరుగుతుందని చిరంజీవి ఫణీంద్ర 'సాక్ష.కాం'తో మాట్లాడుతూ చెప్పారు.

### రొబోటిక్ చేతులు... ఓ మదర్ డిపో!

అంతరిక్ష వ్యర్థాల తొలగింపునకు కాస్మోసర్ఫ్ అభివృద్ధి చేసిన టెక్నాలజీ చాలా వినూత్నమైంది. ప్రధానంగా రెండు భాగాలుంటాయి. ఒకటేమో రివైవర్. గంటకు కొన్ని వేల కిలోమీటర్ల వేగంతో తిరుగుతున్న ఉపగ్రహాల దగ్గరకు వెళ్లి... నాలుగు సాఫ్ట్ రోబో చేతుల సాయంతో ఒడిసిపట్టుకుని.. భూమి వాతావరణం అంచుల్లోకి తీసుకొచ్చి వదిలివేయడం దీని పని. ఈ పని మళ్లీ మళ్లీ చేయగలదీ రివైవర్. ఇంధనం ఖర్చయిపోతే.. మళ్లీ నింపుకునేందుకు ఉపయోగించేదే 'మదర్ క్రాఫ్ట్'. సుమారు మూడు టన్నుల బరువుండే మదర్ క్రాఫ్ట్‌లో 2500 కిలోల వరకూ ఇంధనం ఉంటుందని ఫణీంద్ర తెలిపారు. మదర్ క్రాఫ్ట్‌తోపాటు, రివైవర్‌ను ప్రయోగించిన తరువాత... ఈ వ్యవస్థ దానంతట అదే పనిచేస్తుందని చెప్పారు. ఒకదాని తరువాత ఒకటిగా రివైవర్ సుమారు వంద వరకూ ఉపగ్రహాలు/భాగాలను పట్టుకుని వాతావరణంలోకి విడుదల చేయగలదని వివరించారు.



### ప్రమాదం కాదా?..

అస్సలు కాదంటారు ఫణీంద్ర. చిన్న చిన్న వస్తువులు భూ వాతావరణంలోకి ప్రవేశించిన వెంటనే అక్కడి రాపిడికి మండిపోతాయని, కొంచెం పెద్దసైజున్నవైతే.. అవి పసఫిక్ మహా సముద్రంలో మానవ సంచారం అస్సలు లేని 'పాయింట్ నిమో' వద్ద పడేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అంతేకాకుండా... ఇతర మార్గాలతో పోలిస్తే తాము అభివృద్ధి చేసిన టెక్నాలజీ సాయంతో అంతరిక్ష వ్యర్థాల తొలగింపు పది రెట్లు చౌక అని చెప్పారు. గత 68 ఏళ్లలో వివిధ దేశాలు మొత్తం 20 వేల ఉపగ్రహాలను ప్రయోగిస్తే.. రానున్న ఐదేళ్లకాలంలోనే ఇంకో యాభై వేల ఉపగ్రహాలు కక్ష్యలోకి చేరబోతున్నాయని, ఫలితంగా వ్యర్థాల తొలగింపు మరింత ముఖ్యం కానుందని ఫణీంద్ర వివరించారు. వంద ఉపగ్రహ ప్రయోగాలు జరిగితే అందులో విజయవంతమయ్యేవి 60 శాతం వరకూ మాత్రమేనని గణాంకాలు చెబుతున్నాయని, ఇలాంటి వ్యర్థాలను ప్రయోగించిన ఐదేళ్లలోపు తొలగించాలని అమెరికా ఇటీవలే చేసిన కొత్త చట్టం కారణంగా పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారనుందని అన్నారు. ఇంకో లెక్క ప్రకారం 2031 నాటికల్లా అంతరిక్ష వ్యర్థాల తొలగింపు, ఇతర ఇన్-ఆర్బిట్ సర్వీసుల మార్కెట్ ఏకంగా 1430 కోట్ల డాలర్ల స్థాయికి చేరనుందని చెప్పారు.

### భారతదేశ లక్ష్యలకు అనుగుణంగా..

అంతర్జాతీయ అంతరిక్ష రంగంలో ప్రస్తుతం భారత? వాటా కేవలం రెండు శాతం మాత్రమేనని, కేంద్ర ప్రభుత్వం దీన్ని ఎనిమిది శాతానికి పెంచేందుకు ప్రయత్నిస్తోందని చిరంజీవి ఫణీంద్ర తెలిపారు. అంతరిక్ష రంగానికి సంబంధించిన నిబంధనలను సడలించి, ప్రైవేట్ కంపెనీలకు చోటు కల్పించిన నేపథ్యంలో కాస్మోసర్ఫ్ అంతరిక్ష వ్యర్థాల తొలగింపు మార్కెట్‌లో గణనీయమైన వాటాను పొందే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా రివైవర్‌ను అంతరిక్షంలో పరీక్షించేందుకు సిద్ధంగా ఉన్నామని.. ఇంకో రెండేళ్ల కాలంలో వ్యర్థాల తొలగింపునకు సంబంధించిన తొలి ప్రయోగం జరగవచ్చునని చెప్పారు.

# పేగుల్లో మంచి బ్యాక్టీరియా కేవలం జీర్ణ వ్యవస్థకే కాదు, వీటికి కూడా అవసరమే..!



ఇప్పటికే చాలా మందికి ప్రోటీన్ తీసుకోవడం, స్ట్రెంగ్త్ ట్రైనింగ్, ఎక్కువ కాలరీలు తీసుకోవడం కండరాల పెరుగుదలకు ముఖ్యమని తెలుసు. అయితే, ఇటీవల జరిగిన ఒక అధ్యయనం కండరాల శక్తి, శారీరక పనితీరును ప్రభావితం చేసే మరో ముఖ్య అంశాన్ని గుర్తించింది. పేగుల్లో ఉండే ఒక ప్రత్యేకమైన మంచి బ్యాక్టీరియా కండరాల బలం పెంచడంలో నేరుగా సహాయపడుతుందని ఈ పరిశోధన వెల్లడించింది. ఇది గట్-మసిల్ యాక్సిస్ అనే కొత్త భావనకు బలమైన ఆధారాలను అందిస్తోంది. అంటే పేగులలోని సూక్ష్మజీవుల వాతావరణం కండరాల పనితీరును ప్రభావితం చేస్తుంది. గట్-మసిల్ యాక్సిస్ అనేది జీ ం ్ణ వ్య వ స ్థ (గాస్ట్రోఇంటెస్టైనల్ ట్రాక్ట్), కండరాల మధ్య ఉండే ద్విముఖ సంబంధం. పేగుల ఆరోగ్యం కండరాల పరిమాణం, పనితీరును ప్రభావితం చేస్తుంది. అదే సమయంలో శారీరక వ్యాయామం కూడా పేగులలోని మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేందుకు దోహదపడుతుంది.

### పెరిగిన కండరాల పనితీరు..

గట్ అనే జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం ప్రకారం రోసిబ్యూరియా ఇనులినివోరాన్స్ (=శీంవఎబతీఖు అఅబశ్రీఅఅఅజశీ- ఖీఅం) అనే మంచి బ్యాక్టీరియా కండరాల పనితీరుకు సహజ బూస్టర్‌లా పనిచేస్తుందని వెల్లడైంది. ఇది కేవలం ఆహారాన్ని జీర్ణం చేయడమే కాకుండా, కండరాలు నిర్మాణం అయ్యేందుకు, సమర్థవంతంగా పనిచేయడానికి సంకేతాలు పంపుతుంది. ఇక ఈ పరిశోధనల్లో కొన్ని ముఖ్యాంశాలను కూడా పరిశోధకులు గుర్తించారు. వృద్ధుల్లో ఈ బ్యాక్టీరియా ఎక్కువగా ఉన్నవారికి హ్యాండ్‌గ్రిప్ శక్తి దాదాపు 30 శాతం ఎక్కువగా కనిపించిందని గుర్తించారు. యువతలో ఈ బ్యాక్టీరియా శక్తి మాత్రమే కాకుండా స్టామినా పెరుగుదలతో కూడా సంబంధం కలిగి ఉంది. ఎలుకలపై చేసిన పరీక్షల్లో ఈ బ్యాక్టీరియా ఇచ్చిన గ్రూప్‌లో గ్రిప్ శక్తి 30 శాతం పెరిగింది. మనుషుల్లో కూడా ఈ బ్యాక్టీరియా అధికంగా ఉన్నవారికి లెగ్ ప్రెస్, బెంచ్ ప్రెస్ వంటి వ్యాయామాల్లో మెరుగైన ఫలితాలు కనిపించాయి.

### కండరాలకు శక్తిని ఇస్తుంది..

ఇక ఈ బ్యాక్టీరియా శరీరంలో అమినో ఆమ్లాల వినియోగాన్ని మార్చుతుంది. ఇది కండరాలకు అవసరమైన శక్తి మార్గాలను యాక్టివేట్ చేసి, కండర కణాలు అధిక శక్తిని ఉత్పత్తి చేసుకునేలా సహాయపడుతుంది. సాదారణంగా చెప్పాలంటే ఇది కండరాలకు ఇంధనం అందించే విధానాన్ని మెరుగుపరుస్తుంది. పేగుల్లో లక్షల కోట్ల సూక్ష్మజీవులు (మైక్రోబయోమ్) ఉంటాయి. వీటిలో రోసిబ్యూరియా వంటి మంచి బ్యాక్టీరియా ఎక్కువగా ఉన్నవారు, వ్యాయామం తక్కువ చేసినా కూడా సహజంగా బలంగా ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు.

### పేగుల ఆరోగ్యం మెరుగైతే..

పేగుల ఆరోగ్యం మెరుగైతే కండరాల శక్తి కూడా మెరుగవుతుంది. అందుకే కొన్ని అలవాట్లు పాటించడం ద్వారా గట్ మసిల్ యాక్సిస్‌ను మెరుగుపరుచుకోవచ్చు. దీని కోసం ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. ఇది మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదపడుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఇది మైక్రోబయోమ్ వైవిధ్యాన్ని పెంచుతుంది. ప్రోబయోటిక్స్, ప్రీబయోటిక్స్ ఆహారంలో చేర్చాలి. ఇవి పేగుల సమతుల్యతను మెరుగుపరుస్తాయి. ఈ పరిశోధన ఒక ముఖ్యమైన విషయాన్ని చెబుతోంది. కండరాల పెరుగుదల కేవలం ప్రోటీన్ షేక్స్ లేదా బరువులు ఎత్తడంపైనే ఆధారపడదు. పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ప్రోబయోటిక్స్ కూడా కండరాల బలం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

# ఊపిరినిచ్చే 'విటమిన్‌ఉసీ'

## వాయు కాలుష్య సంబంధ వ్యాధుల నుంచి రక్షణ

## యూటీఎస్, వూల్‌కాక్ ఇన్‌స్టిట్యూట్ అధ్యయనం

విటమిన్‌ఉసీ.. రోగనిరోధక శక్తిని పెంచడంలో దీనిది ప్రత్యేక పాత్ర. విటమిన్‌ఉసీ ప్రయోజనాల చిట్టా చాలా పెద్దదే. అయితే ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న వాయుకాలుష్య సంబంధ ఊపిరితిత్తుల వ్యాధుల నుంచి రక్షించడంలో విటమిన్‌ఉసీ దోహదం చేస్తుందని ఓ అధ్యయనంలో వెల్లడైంది. వాహనాల నుంచి వెలువడే కర్బన ఉద్గారాలు, వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం వల్ల వచి?చన పొగ, దుమ్ముతో కూడిన తుపానుల వల్ల కలిగే ఊపిరితిత్తుల వ్యాధుల నుంచి ప్రజలను రక్షించడంలో విటమిన్‌ఉసీ ప్రయోజనకారి అని యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ సిడ్నీ (యూటీఎస్), వూల్‌కాక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఇటీవల ఆ?రస్టేలియాలో నిర్వహించిన అధ్యయనంలో తేలింది. పీఎంఉ2.5 కాలుష్యానికి గురైన ఎలుకలు, ప్రయోగశాలలో పెరిగిన మానవ కణజాలాలపై వరుస ప్రయోగాలు చేయడం ద్వారా విటమిన్‌ఉసీ ప్రభావాలను పరిశోధకులు పరీక్షించారు.

### మైటోకాండ్రియాకు రక్షణ

పీఎం2.5 ప్రేరిత కణ అసమతుల్యత, వాపును విటమిన్‌ఉసీ సమర్థవంతంగా నిరోధిస్తుందని పరిశోధన కనుగొంది. కణాలలో హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుందని.. మైటోకాండ్రియా దెబ్బతినకుండా కాపాడుతుందని తేలింది. వాయు కాలుష్యం వల్ల అధిక ప్రమాదం పొంచి ఉన్న వ్యక్తులకు విటమిన్‌ఉసీ సహాయపడుతుందని పరిశోధకులు భావిస్తున్నారు. కోట్లాది మంది ప్రజలను ప్రభావితం చేసే ప్రపంచ సమస్యకు తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారంగా దీన్ని పరిగణిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే సిఫార్సు చేసిన గరిష్ట మోతాదు వరకే విటమిన్‌ఉసీని తీసుకోవాలని పరిశోధకులు సూచిస్తున్నారు. కానీ మోతాదుకు మించి తీసుకుంటే ప్రమాదమని.. వైద్యుల సూచన మేరకే స్వీకరించాలని స్పష్టం చేశారు. అదే సమయంలో వాయు కాలుష్యం వల్ల కలిగే నష్టాలన్నింటినీ తొలగించగల అద్భుత పదార్థం ఇది కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

### ప్రాణాలను హరిస్తోంది..

గాలి నాణ్యతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన పీఎంఉ2.5 స్థాయి ఏడాదిలో ఒక్కో క్యూబిక్ మీటర్‌కు 40 ?పమైక్రోగ్రామ్స్ వరకు ఆమోదయోగ్యం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ఇది 5 ?పమైక్రోగ్రామ్స్ మించకూడదు. పారి?టక్యులేట్ మ్యాటర్ (పీఎం)ఉ2.5 అంటే 2.5 మైక్రోమీటర్లు లేదా అంతకంటే తక్కువ వ్యాసంగల కణ పదార్థం. ఇది మానవ జుట్టు కంటే దాదాపు 30 రెట్లు చిన్నగా ఉంటుంది. వాహనాల నుంచి వెలువడే పొగ, ధూళి గాలిలోకి కలిసి ప్రాణాలను హరిస్తున్నాయి. ఈ కణాలు చాలా చిన్నవి కాబట్టి ఊపిరితిత్తులు, రక్తప్రవాహంలోకి ప్రవేశించి గుండె, ఊపిరితిత్తుల వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు, అకాల మరణాలను గణనీయంగా పెంచుతున్నాయి. వాయు కాలుష్యం ధూమపానం కంటే ప్రమాదకారి. స్టేట్ ఆఫ్ గ్లోబల్ ఎయిర్ నివేదికఉ2025 ప్రకారం ఎయిర్ పొల్యూషన్‌తో ప్రపంచవ్యాప్తంగా 2023లో 79 లక్షల మంది మరణించారు.

ప్రపంచవ్యాప్తంగా విటమిన్‌ఉసీ అమ్మకాల విలువ 2024లో రూ.19,800 కోట్లు

2030-34 మధ్య విక్రయాల విలువ

రెండింతలు దాటుతుందని మార్కెట్ అంచనా

ప్రయోజనాలు ఎన్నో..

చర్మ ఆరోగ్యానికి కావాల్సిన కొల్లాజెన్ ఉత్పత్తికి, కణాలు దెబ్బతినకుండా రక్షించడానికి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా విటమిన్‌ఉసీ పనిచేస్తుంది.

దీర్ఘకాలిక వ్యాధులు, గుండె సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

ఎముకలు, రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచడంలో దోహదపడుతుంది.

గాయాలను నయం చేయడంతోపాటు మహిళల్లో వంధ్యత్వాన్ని ఎదుర్కోవడంలో తోడ్పడుతుంది.




EDITOR, Printed, Published and Owned by KOTLAPALLI FOUZIYAPrinted at Mis FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,SREEKANTAPURAM,HINDUPUR,SRI SATYA SAI,ANANTHAUR,ANDHPRADESH-515201.Cell7668886666Printing Press: FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,LAKSHMIPURAM,HINDUPUR,SRI SATYASAI,ANAN THAUR, ANDHPRADESH- 515201.RNI Regd No APTEL/26/A0016